# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జన శ్రేయస్సే మా బాధ్యత

సంపుటి : 01 సంచిక : 352, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం -25 - ఏప్రిల్ - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## నిఘా వైఫల్యం, భద్రతా లోపంపై విచారణ చేపట్టాలి

- జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాద దాడిని కాంగ్రెస్ ఖండించింది




- ఈ ఘటనను వినియోగించుకుంటూ మత ఘర్షణలు వ్యాప్తి చేసున్న బిజెపిపై ఆగ్రహం వ్యక్తం
- బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తాం
- దేశవ్యాప్తంగా భావోద్వేగాలను రెచ్చగొట్టడానికి హిందువులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారు మిగతా..2లో

ఏఐ, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకతపై

## ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు వర్క్‌షాప్




2లో

వర్క్‌షాప్‌కు హాజరై ప్రారంభోపన్యాసం చేసిన సీఎం చంద్రబాబు

ఏఐ, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపై సీఎం మార్గనిర్దేశం

ఈ వర్క్‌షాప్‌కు హాజరైన సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులు

# తెగువ చూపారు..

# వారందరికీ సెల్యూట్

## దుర్మార్గమైన రెడ్‌బుక్ పాలన జరుగుతోంది"




- జై జగన్.. అన్నారని కేసులు పెట్టారు..
- రూపాయికి ఇడ్లీ వస్తుందో లేదో తెలియదు...
- జగన్ చేయగలిగాడు.. బాబు ఎందుకు చేయలేకపోతున్నాడు?'
- ఇలాంటి పాలనే రాష్ట్రంలో జరుగుతోంది..

తాడేపల్లి: ఉప ఎన్నికలు, అవిశ్వాస తీర్మానాల సమయంలో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు తెగువ చూపారని.. వారందరికీ సెల్యూట్ చేస్తున్నానని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో గురువారం ఆయన భేటీ అయ్యారు. ముందుగా జమ్ముకశ్మీర్‌లోని ఉగ్రవాదుల దాడిలో అసువులు బాసిన వారి మృతికి సంతాపంగా వైఎస్ జగన్, వైఎస్సార్‌సీపీ నాయకులు కాసేపు మౌనం పాటించారు. అనంతరం సమావేశం ప్రారంభించారు.

దుర్మార్గమైన రెడ్‌బుక్ పాలనలో..

'ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. యుద్ధ వాతావరణంలో ప్రజలు బతుకుతున్నారు. దుర్మార్గమైన రెడ్‌బుక్ పాలన జరుగుతోంది" అని వైఎస్ జగన్ మండిపడ్డారు. ప్రజావ్యతిరేకతను అణచివేయడం సాధ్యం కాదన్న ఆయన.. మేనిఫెస్టో అమలు చేయకపోతే ప్రతి వైఎస్సార్‌సీపీ కార్యకర్త నిలదీస్తాడని చెప్పారు. "బలం లేకపోయినా స్థానిక సంస్థల్లో టీడీపీ పోటీ చేస్తోంది. ప్రజలు ఓడించారు కాబట్టే.. చంద్రబాబు తన సొంత నియోజకవర్గం చంద్రగిరిని విడిచిపెట్టి కుప్పం వెళ్లిపోయాడు. అక్కడ బీసీలు ఉన్నారు.. వారు ఆర్థికంగా ఇతరత్రా బలంగా ఉండరు కాబట్టి, వారిని తొక్కితొక్కిపెట్టవచ్చని చంద్రబాబు కుప్పంలో పాగావేశారు" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.

జై జగన్.. అన్నారని కేసులు పెట్టారు..

చంద్రగిరి ఎంపీపీ ఉప ఎన్నికల్లో గెలిచాక జై జగన్, జై వైఎస్సార్‌సీపీ మిగతా..2లో

## మే2న అమరావతి పనుల పునఃప్రారంభం



- నేడు ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీని అమరావతికి ఆహ్వానించనున్న చంద్రబాబు దంపతులు!
- మోదీ పర్యటనను ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఏపీ ప్రభుత్వం
- అమరావతిలో భారీ ఏర్పాట్లు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు(ఏప్రిల్ 25) దేశ రాజధాని ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ పర్యటనలో ఆయన ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. చంద్రబాబు వెంట ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి కూడా ఢిల్లీ వెళ్లనున్నారు. చంద్రబాబు దంపతులు రేపు మధ్యాహ్నం ఢిల్లీకి బయలుదేరి వెళతారు. అనంతరం సాయంత్రం 4:30 గంటలకు మోదీతో సమావేశం అవుతారు. మే 2వ తేదీన రాజధాని అమరావతిలో చేపట్టనున్న కార్యక్రమానికి ప్రధానిని అధికారికంగా మిగతా..2లో

## సైలెంట్‌గా నరాలు తెంచినట్లే

జమ్మూకశ్మీర్‌లో పహల్గాం దాడి తర్వాత భారత్ పాక్‌కు ఊహించని దెబ్బ నిలిపివేతతో తీవ్ర పరిణామాలే.. తక్షణం లేకపోయినా.. మెల్లగా నొప్పి తెలుస్తుంది



ఇంటర్నెట్‌డెస్క్: జమ్మూకశ్మీర్‌లో పహల్గాం దాడి తర్వాత భారత్ పాక్‌కు ఊహించని దెబ్బకొట్టింది. న్యూదిల్లీ మిలిటరీ చర్యలు తీసుకొంటుందని ఊహించిన పాక్ సైనికాధికారులు సరిహద్దుల్లో తమ వనరులు మోహరించుకొని కూర్చొన్నారు. కానీ, వారి ఊహకు అందని దెబ్బకొట్టింది భారత్. అదే సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేయడం. మిగతా..2లో

## 'ప్రపంచానికి దారిచూపేలా భారత్ సమ్మిట్ 2025'




తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ సదస్సు భారత్ సమ్మిట్ 2025.

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 25, 26 తేదీల్లో'భారత్ సదస్సు-2025' నిర్వహించనుంది.

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు

## కర్రెగుట్ట అడవుల్లో భారీ ఆపరేషన్

- దండకారణ్యంలో భారీ కూంబింగ్ ఆపరేషన్.. 5000 బలగాలతో గాలింపు
- దాదాపు 5000 మంది భద్రతా బలగాలతో మావోయిస్టుల కోసం గాలింపు.
- గత మూడు రోజులుగా కొనసాగుతున్న కూంబింగ్.
- కీలక మావోయిస్టు నేతలు ఉన్నారన్న పక్కా సమాచారంతో వేట.
- మావోయిస్టులను చుట్టుముట్టామని బస్తర్ పోలీసుల ప్రకటన.



హైదరాబాద్: తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దులోని దండకారణ్యం ప్రాంతంలో మావోయిస్టుల ఏరివేత ఆపరేషన్ తీవ్రతరమైంది. ముఖ్యంగా కర్రెగుట్ట అటవీ ప్రాంతంలో గత మూడు రోజులుగా భద్రతా బలగాలు పెద్ద ఎత్తున కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. ఈ ఆపరేషన్‌లో సుమారు 5000 మంది భద్రతా సిబ్బంది (తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ పోలీసులు, కేంద్ర బలగాలు) పాల్గొంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. మిగతా..2లో

## పహల్గాం ఉగ్రదాడి.. రాష్ట్రపతితో అమిత్ షా, జై శంకర్ కీలక భేటీ



- పహల్గాం ఉగ్ర దాడి ఘటనకు సంబంధించి పలు అంశాలను ఆమెకు వివరించినట్లు సమాచారం
- ఈ భేటీకి సంబంధించిన ఫొటోను రాష్ట్రపతి తన 'ఎక్స్' ఖాతాలో షేర్

# ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే

# వెతికి మరీ శిక్షిస్తాం

## వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు

- సైలెంట్‌గా నరాలు తెంచినట్లే: భవిష్యత్తులో పాక్‌కు భరించలేని బాధ..!
- బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం
- ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారు"



పహల్గాం ఘటనపై మోదీ స్ట్రాంగ్ వార్నింగ్

పట్నా: ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదులకు, వారికి మద్దతిస్తున్న వారికి కలలో కూడా ఊహించని విధంగా కఠిన శిక్ష విధిస్తామన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బిహార్‌లోని మధుబనిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా పహల్గాంలో ఉగ్రదాడి గురించి ఆయన ప్రస్తావిస్తూ.. ముష్కరులకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. తొలుత తన ప్రసంగం ఆరంభంలో పహల్గాం మృతులకు ప్రధాని నివాళులర్పించారు. మోదీతో పాటు సభలోని వారంతా ఒక నిమిషం పాటు మౌనం పాటించి అంజలి ఘటించారు. అనంతరం దాడి గురించి ప్రధాని స్పందించారు. "ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు యావత్ దేశం అండగా ఉంది. క్షతగాత్రులను ఆదుకునేందుకు మిగతా..2లో

## పహల్గామ్ దాడి నేపథ్యంలో భారత్ చర్యలకు పాక్ ప్రతిచర్య

# ఢీ అంటే ఢీ

- సింధూ జల ఒప్పందాన్ని నిలిపివేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన పాక్
- నీటిని ఆపితే యుద్ధంగా పరిగణిస్తామని హెచ్చరిక
- భారత్‌తో సిమ్లా సహా అన్ని ద్వైపాక్షిక ఒప్పందాల తాత్కాలిక నిలిపివేత
- భారత విమానాలకు గగనతలం మూసివేత, వాణిజ్యంపై నిషేధం
- దౌత్య సిబ్బంది తగ్గింపు, వీసాల రద్దు వంటి ప్రతీకార నిర్ణయాలు



వివరాలు 2లో..

ఢిల్లీ: జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ తీసుకున్న కఠిన దౌత్యపరమైన చర్యలకు ప్రతిగా పాకిస్తాన్ కూడా తీవ్రంగా స్పందించింది. సిమ్లా ఒప్పందంతో సహా భారత్‌తో ఉన్న అన్ని ద్వైపాక్షిక ఒప్పందాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు గురువారం ప్రకటించింది. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధ్యక్షతన జరిగిన జాతీయ భద్రతా కమిటీ సమావేశం అనంతరం ఈ కీలక నిర్ణయాలు వెలువడ్డాయి. సింధూ నదీ జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయడాన్ని పాకిస్తాన్ తీవ్రంగా వ్యతిరేకించింది. ఒప్పందం ప్రకారం తమకు రావాల్సిన నీటి ప్రవాహాన్ని ఆపడానికి లేదా దారి మళ్లించడానికి ప్రయత్నిస్తే, దానిని 'యుద్ధ చర్య'గా పరిగణిస్తామని

# తెగువ చూపారు.. వారందరికీ సెల్యూట్: వైఎస్ జగన్

మొదటి పేజి తరువాయి



చంద్రగిరి ఎంపీపీ ఉప ఎన్నికల్లో గెలిచాక జై జగన్, జై వైఎస్సార్‌సీపీ అన్నారని కేసులు పెట్టారు. గ్రామాల్లో తెలుగుదేశం నాయకులు తిరిగే ధైర్యంలేదు. తిరిగితే ఇచ్చిన హామీలపై ప్రజలు నిలదీస్తారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ విధ్వంసం. ప్రభుత్వ స్కూళ్లకు వెళ్లడాన్ని నరకంగా మార్చేశారు. విద్యా, వైద్య రంగాలు దారుణంగా తయారయ్యాయి. చంద్రబాబుగారు అధికారంలో వచ్చాక 4 లక్షలు పెన్షన్లు తీసేశారు. అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయింది. బెల్టుషాపులు గుడి, బడి పక్కనే కనిపిస్తున్నాయి.

రూపాయికి ఇడ్లీ వస్తుందో లేదో తెలియదు కానీ..

..ప్రతి బాటిల్‌పైన రూ.20ల ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. వైఎస్సార్‌సీపీలో కన్నా ఇసుక రేటు రెండింతలు పెరిగింది. ఉచితం అని చెప్పి.. దోచుకుంటున్నారు. పైనుంచి కిందిదాకా ముడుపులు చెల్లిస్తేనే మైనింగ్ అయినా, పరిశ్రమ అయినా నడిచేది. అవినీతినుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి డైవర్షన్ టాపిక్స్ ఎంచుకుంటున్నారు. విశాఖపట్నంలో ఊరూపేరు లేని ఉర్సా లాంటి కంపెనీలకు రూ.3,000 కోట్లు ఖరీదు చేసే భూములిస్తున్నారు. ఒక చిన్న ఇంట్లో రెషిడెన్షియల్ అపార్ట్‌మెంట్ కట్టే కరెంటు బిల్లు ఆ కంపెనీ కడుతుంది. అమెరికాలో వాళ్ల ఆఫీసు చూస్తే.. అది కూడా చిన్న ఇల్లే. రూపాయికి ఇడ్లీ వస్తుందో లేదో తెలియదు కానీ చంద్రబాబు హయాంలో ఉర్సా లాంటి ఊరూ పేరు కంపెనీకి రూ.3,000 కోట్ల డబ్బులు దోచిపెడుతున్నారు. విశాఖపట్నంలో లూలు గ్రూపులకు, లిల్లీ గ్రూపులకు రూ.1500- 2000 వేల కోట్లు ఖరీదు చేసే భూములను.. టెండర్లు లేకుండా కట్టబెట్టారు.

జగన్ చేయగలిగాడు.. బాబు ఎందుకు చేయలేకపోతున్నాడు?'

..లెఫ్ట్, రైట్, సెంటర్ రాష్ట్రాన్ని రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. అమరావతి నిర్మాణ పనుల్లోనూ దోపిడీ. 2018లో ఐదేళ్ల కిందట చంద్రబాబు హయాంలో టెండర్లు పిలిచినప్పుడు పనుల విలువ రూ. రూ.36,000 కోట్లు. అప్పట్లో ఇప్పటికన్నా స్టీలు, సిమెంట్లు రేట్లు ఎక్కువ. అయినా కూడా ఆ రూ.36,000 కోట్ల విలువ ఈరోజు రూ.78,000 కోట్లకు పెంచేశారు. టెండర్లు రింగ్ ఫార్మ్ చేసి వాళ్ల కాంట్రాక్టర్లకే ఇచ్చుకుంటున్నారు. మొబలైజేషన్ అడ్వాన్సులు కొత్తగా ఇవ్వడం మొదలుపెట్టాడు. 10 శాతం మొబలైజేషన్ అడ్వాన్సులు ఇవ్వడం, అందులో 8శాతం కమీషన్లుగా తీసుకోవడం.. ప్రభుత్వం చేసిన అప్పులన్నీ ఎక్కడకు పోతున్నాయో తెలియడంలేదు. గతంలో ఎందుకు జగన్ చేయగలిగాడు.. చంద్రబాబు ఎందుకు చేయలేకపోతున్నాడు?" అంటూ వైఎస్ జగన్ ప్రశ్నించారు.

బాబు హయాంలో బటన్లు లేవు.. నేరుగా ఆయన జేబులోకే డబ్బులు

"జగన్ నేరుగా బటన్ నొక్కి అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి వేసేవాడు. ఇప్పుడు చంద్రబాబు హయాంలో బటన్లు లేవు.. నేరుగా ఆయన జేబులోకే పోతున్నాయి. ఇదే విషయాన్ని ఎన్నికల సమయంలో మొత్తుకుని చెప్పాను. చంద్రబాబు నాయుడుని నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే. ఈ రోజు ప్రతి ఇంట్లో చర్చ జరుగుతోంది. వీటికి సమాధానం చెప్పుకోలేక ప్రతిరోజూ డైవర్షనే. ఒక రోజు లడ్డూ, మరోరోజు బోటు.. ఇంకోరోజు ఐపీఎస్ ఆధికార్ల అరెస్టులు అంటూ డైవర్షన్లు

### ఇలాంటి పాలనే రాష్ట్రంలో జరుగుతోంది..

..కరెంటు బిల్లులు షాక్ కొట్టేలా పెంచారు.. వీటి గురించి అడిగితే.. ఆయన చేసిన లిక్కర్ స్కాంను మరలా ఇంకొకరు మీద రుద్ది అరెస్టు చేస్తాడు. ఇలా ప్రతి రోజూ ఏదో ఒక సెన్సేషన్ క్రియేట్ చేసి దాన్నుంచి టాపిక్ డైవర్షన్ చేయడం పరిపాటిగా మారింది. రోమన్ రాజులు మీద ప్రజల్లో వ్యతిరేకత ఎక్కువగా వస్తుందని గ్లాడియేటర్స్‌ను పెట్టిన గేమ్స్ ఆడించేవాళ్లు. మనుషులు చేతుల్లో కత్తులు పెట్టి, జంతువులను పెట్టి.. చనిపోయేవరకు యుద్ధాలు చేయించేవారు. వాటని ప్రజలు చూసేలా చేసి వారిని మభ్యపెట్టి డైవర్ట్ చేసేవారు. దీంతో రాజు ఎలా పరిపాలన చేస్తున్నారో చర్చించడం మాని ప్రజలు ఆ ఆటలు గురించే చర్చించేవారు. మిగిలిన విషయాలు పక్కకు పోయేవి. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో పాలన జరుగుతుంది. ఎంతో మంచి చేసిన మనమే ప్రతిపక్షంలో కూర్చొన్నాం. ఇక ఏ మంచీ చేయకుండా, మోసం చేసిన చంద్రబాబు పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పక్కరలేదు ఇంత మోసం చేసిన మనిషిని ప్రజలు సింగిల్ డిజిట్ రాని పరిస్థితుల్లోకి పరిమితం చేస్తారు.ఆ రోజు వస్తుంది. కచ్చితంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అఖండమైన మెజార్టీతో అధికారంలోకి వస్తుంది. ప్రతి కార్యకర్తకు.. మన ప్రభుత్వంలో మీ జగన్ 2.0లో తోడుగా ఉంటాడు అని హామీ ఇస్తున్నాను. ఈ రోజు కార్యకర్త ఎంతలా ఇబ్బంది పడుతున్నాడో చూస్తున్నాను" అని వైఎస్ జగన్ అన్నారు.

# సైలెంట్‌గా నరాలు తెంచినట్లే



మొదటి పేజి తరువాయి

కానీ, వారి ఊహకు అందని దెబ్బకొట్టింది భారత్. అదే సింధూ జలాల ఒప్పందాన్ని సస్పెండ్ చేయడం. వాస్తవానికి గతంలో పాక్‌తో యుద్ధాలు, సైనిక ఘర్షణలు జరిగినప్పుడు కూడా దయతో భారత్ ఈ ఒప్పందాన్ని రద్దు చేయకుండా కట్టుబడింది. ఎందుకంటే ఆ నదుల జలాలు పొరుగుదేశానికి జీవనాడులు. కానీ, ఈసారి సహనం నశించిపోవడంతో ఈ నిర్ణయం తీసుకొంది. ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన నీటి పంపిణీల్లో సింధూ జలాల ఒప్పందం ఒకటి. 1960లో ప్రపంచ బ్యాంక్ మధ్యవర్తిత్వంతో భారత్-పాక్ దీనిని కుదుర్చుకొన్నాయి. ఆరు నదుల నీటిని ఇరుదేశాలు పంచుకొన్నాయి. దీని కింద సింధూ, జీలమ్, చీనాబ్ నదుల నీరు పాకిస్థాన్‌కు దక్కింది. ఇవి కాకుండా బియాస్, సట్లెజ్ జలాలు కూడా వెళుతుంటాయి. ఇక భారత్ ఈ నదుల్లో ప్రవహించే నీటిని పాక్‌కు చేరేలా వాడుకోవాలి. అంటే జలవిద్యుత్ ఉత్పత్తి వంటి వాటికి మాత్రమే వినియోగించాలి. కానీ, పాక్ ఈ నీటి పైనే ఆధారపడింది. దీనిని దృష్టిలో ఉంచుకొనే ఎన్ని సంఘర్షణలు జరిగినా భారత్ దయతో ఈ ఒప్పందం కొనసాగించింది.

నిలిపివేతతో తీవ్ర పరిణామాలే..

ఈ ఒప్పందం నిలిపివేత పాకిస్థాన్‌ను ఎండబెడుతుంది. ఆ దేశంలో నీటి సరఫరా అత్యధికంగా ఈ నదుల పైనే ఆధారపడింది. ఆ దేశంలో 23.7 కోట్ల మంది ప్రజల తాగునీటి అవసరాలకు ఈ జలాలను వాడతారు. కరాచీ, లాహోర్, ముల్తాన్ నగరాలు నేరుగా ఈ నదుల నీటినే ప్రజలకు అందిస్తున్నాయి. పాక్ వ్యవసాయానికి వాడే నీటిలో 80శాతం ఈ ఒప్పందం కింద లభించేదే. 16 లక్షల హెక్టార్లు సాగవుతుంటాయి. ముఖ్యంగా పాక్ రాజకీయాలు, సైన్యాన్ని శాసించే పంజాబ్ ప్రావిన్స్‌కు ఇది జీవనాడి. ఆ దేశ జీడీపీలో 23 శాతం వ్యవసాయం నుంచే లభిస్తుంది. ఇక గ్రామీణ ప్రాంతాల్లో 68 శాతం ప్రజలు దీనిపైనే ఆధారపడ్డారు. సింధూ బేసిన్ నుంచి పాక్‌కు 154.3 మిలియన్ ఎకరాల అడుగుల (ఎమ్ఏఎఫ్) నీటిని ఏటా సరఫరా చేస్తోంది. ఆ దేశ ఆహారభద్రతకు ఇది చాలా కీలకం. పాకిస్థాన్ ఇప్పటికే తీవ్రమైన నీటి కరవులో ఉంది. ఆ దేశ ఇరిగేషన్ మేనేజ్‌మెంట్ అధ్వానస్థితికి చేరింది. భూగర్భజలాలు పడిపోతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉప్పునీరు చొచ్చుకొస్తోంది. పాకిస్థాన్ విద్యుత్తుకు కీలకమైన మంగల డ్యామ్‌ను జీలమ్ నదిపై నిర్మించారు. ఇది ఏటా ఆ దేశ విద్యుత్తు ఉత్పత్తిలో 8 శాతం ఇక్కడి నుంచే జరుగుతుంది. ఇక సింధూ నదిపై నిర్మించిన తర్బెల డ్యామ్ పాక్ వినియోగంలో 16 శాతానికి సమానమైన విద్యుత్తును తయారుచేస్తుంది. తాజాగా సింధూ జలాల ఒప్పందంతో పాక్‌లో 24శాతం జల విద్యుత్తుపై ప్రతికూల ప్రభావం పడనుంది. మరోవైపు, తనకు ఇప్పటికే వస్తున్న నీటిని నిల్వ చేసుకొనే సామర్థ్యం పాక్‌కు లేదు. అక్కడ మంగలా, తర్బెల డ్యామ్‌లు కేవలం 14.4 ఎమ్ఏఫ్ నీటిని మాత్రమే నిల్వ చేయగలవు. పాక్ వాటాగా ఏటా లభించే నీటిలో ఇది 10 శాతానికి సమానం. పాకిస్థాన్ జీడీపీలో 25శాతం ఈ నదుల నుంచే లభిస్తోందంటే.. భారత నిర్ణయం ఆ దేశాన్ని భవిష్యత్తులో ఎలా ప్రభావితం చేయనుందో అర్థం చేసుకోవచ్చు.

నిపుణులు ఏమంటున్నారు..?

గతంలో సింధూజలాల కమిషనర్‌గా పనిచేసిన ప్రదీప్‌కుమార్ సక్సెనా దీనిపై స్పందిస్తూ.. "నదికి ఎగువ భాగాన ఉన్న దేశంగా భారత్‌కు అధిక ఆప్షన్లు ఉంటాయి. ఈ ఒప్పందం రద్దుకు తొలి అడుగుగా.. ఈ సస్పెన్షన్‌ను చూడొచ్చు. ఇక ఒప్పందం రద్దుకు సరైన ప్రొవిజన్లు ఏమీ లేవు. కానీ, వియన్నా కన్వెన్షన్ ఆన్ లా ఆఫ్ ట్రీటీస్‌లోని ఆర్టికల్ 62 ప్రకారం పరిస్థితులు ఉంటే రద్దు చేసుకోవచ్చు. సింధూ జలాల ఒప్పందం కింద కిషన్ గంగా ఇతర రిజర్వాయర్లలో పేరుకున్న బురదను తొలగించేందుకు నీటి విడుదలను ఈ ఒప్పందం ఆపుతుంది. ఎందుకంటే.. ఇప్పుడు నీరు దిగువకు విడుదల చేస్తే.. మళ్లీ నీరు నింపేందుకు ఆగస్టు వరకు ఎదురుచూడాల్సిందే. తాజాగా ఒప్పందం సస్పెన్షన్‌తో ఎప్పుడంటే అప్పుడు దిగువకు విడుదల చేసి.. తాజా నీటిని నింపుకొనే అవకాశం లభిస్తుంది. నిజంగా భారత్ ఇలా చేస్తే.. పాక్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లో పంటలు తీవ్రంగా దెబ్బతింటాయి" అని పేర్కొన్నారు. ఇక వర్షాకాలంలో నీటి నిల్వలపై ఆంక్షలు తొలగినట్లే. కశ్మీర్‌లోయలో జీలం నది వరదలు రాకుండా నిర్మాణాలు చేపట్టేలా స్వేచ్ఛగా చర్యలు తీసుకోవచ్చు.

తక్షణం లేకపోయినా.. మెల్లగా నొప్పి తెలుస్తుంది

భారత నిర్ణయం ప్రభావం తక్షణమే పాక్‌పై కనిపించకపోవచ్చు. నీటి ప్రవాహాన్ని వెంటనే ఆపడం సాధ్యం కాదు. సింధూ జలాలను నిల్వ చేయడానికి, మళ్లించడానికి తగిన వసతులు లేవు. ఇప్పటివరకు ఉన్న ఒప్పందం కారణంగా సింధూ, జీలం, చీనాబ్ నదుల ప్రవాహానికి ఆటంకం కలిగించే నిర్మాణాలు చేపట్టకూడదు. కాకపోతే తక్షణమే 5-10శాతం ప్రవాహాన్ని మాత్రం తగ్గించగలదు. ఒప్పందం నిలిపివేతతో భారత్ స్వేచ్ఛగా నిర్మాణాలు చేపట్టవచ్చు. ఇక్కడ భారీ డ్యామ్‌లకు ఏళ్ల సమయం పట్టొచ్చు. కానీ, ఒక్కసారి నిర్మాణాలు జరిగితే పాక్ గొంతు ఎండినట్లే. మహా అయితే పాక్ ప్రపంచ బ్యాంక్ లేదా ఐరాసకు వెళ్లి గోడు వెళ్లబోసుకుంటుంది.

# ఉగ్రవాది ఎక్కడ నక్కినా సరే వెతికి మరీ శిక్షిస్తా

మొదటి పేజి తరువాయి



క్షతగాత్రులను ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ఈ ఉగ్రదాడి కారణంగా ఓ తల్లి కుమారుడిని కోల్పోయింది. ఓ సోదరికి జీవిత భాగస్వామి దూరమయ్యాడు. కార్గిల్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతిఒక్కరిలోనూ బాధ, ఆగ్రహం ఉన్నాయి. ఇది కేవలం పర్యాటకులకు జరిగిన దాడి మాత్రమే కాదు.. భారత ఆత్మపై దాడి చేసేందుకు శత్రువులు చేసిన సాహసం" అని మోదీ అన్నారు.

సైలెంట్‌గా నరాలు తెంచినట్లే: భవిష్యత్తులో పాక్‌కు భరించలేని బాధ..!

"పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు.. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా. బాధితులకు న్యాయం చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తాం. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొనేందుకు దేశం మొత్తం దృఢ సంకల్పంతో ఉంది. ఉగ్రవాదుల స్వర్గధామాన్ని నిర్వీర్యం చేసేందుకు సమయం ఆసన్నమైంది. ఉగ్రమూకల వెన్నెముకను 140 కోట్ల మంది విరిచేస్తారు" అని ప్రధాని గట్టిగా హెచ్చరించారు. ఈసందర్భంగా భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలియజేశారు. "మానవత్వాన్ని విశ్వసించే ప్రతిఒక్కరూ మాకు అండగా నిలిచారు. వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నా. ఉగ్రవాదంతో భారత ఐకమత్య స్ఫూర్తిని బద్దలు కొట్టలేరు. ఉగ్రవాదానికి శిక్ష తప్పదు" అని మోదీ స్పష్టం చేశారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు నరమేధానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు.

# ఢీ అంటే ఢీ

మొదటి పేజి తరువాయి



దానిని 'యుద్ధ చర్య'గా పరిగణిస్తామని పాక్ ప్రధాని కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో హెచ్చరించింది. తమ జాతీయ శక్తి సామర్థ్యాల మేరకు పూర్తిస్థాయిలో ప్రతిస్పందిస్తామని స్పష్టం చేసింది. అంతేకాకుండా, భారత్‌కు చెందిన లేదా భారత్ ద్వారా నడిచే అన్ని విమానాలకు తక్షణమే తమ గగనతలాన్ని మూసివేస్తున్నట్లు పాకిస్తాన్ ప్రకటించింది. భారత్‌తో అన్ని రకాల వాణిజ్యాన్ని, పాకిస్తాన్ మీదుగా ఇతర దేశాలకు జరిగే వాణిజ్యాన్ని కూడా తక్షణమే నిలిపివేస్తున్నట్లు తెలిపింది. భారత్ చర్యలకు బదులుగా వాఘా సరిహద్దు పోస్టును మూసివేయడంతో పాటు, ఇస్లామాబాద్‌లోని భారత హైకమిషన్‌లోని సిబ్బంది సంఖ్యను 30కి తగ్గించాలని, ఇక్కడి భారత రక్షణ శాఖ అధికారులను బహిష్కరించాలని కూడా పాకిస్తాన్ నిర్ణయించింది. నిన్న భారత్ తీసుకున్న చర్యలకు ప్రతిగానే పాకిస్తాన్ ఈ నిర్ణయాలు తీసుకుంది. సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేయడం, దౌత్య సంబంధాలను తగ్గించడం, పాక్ దౌత్యవేత్తలను, రక్షణ శాఖ అధికారులను బహిష్కరించడం, పాక్ పౌరులకు వీసాలు రద్దు చేసి 48 గంటల్లో దేశం విడిచి వెళ్లాలని ఆదేశించడం, అటారీ-వాఘా సరిహద్దును మూసివేయడం వంటి చర్యలను భారత్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, పాకిస్తాన్‌లో ఉగ్రవాదాన్ని ప్రేరేపించడం, సరిహద్దుల ఆవల హత్యలు, అంతర్జాతీయ చట్టాలను, కాశ్మీర్‌పై ఐక్యరాజ్యసమితి తీర్మానాలను భారత్ పాటించడం లేదని ఆరోపిస్తూ, ఈ పరిస్థితులు చక్కబడే వరకు ఒప్పందాలను నిలిపివేస్తున్నట్లు పాకిస్తాన్ పేర్కొంది.

# మే2న అమరావతి పనుల పునఃప్రారంభం

మొదటి పేజి తరువాయి



అమరావతిలో చేపట్టనున్న కార్యక్రమానికి ప్రధానిని అధికారికంగా ఆహ్వానించడమే ఈ భేటీ ప్రధాన అజెండాగా తెలుస్తోంది.

అమరావతి పనుల పునఃప్రారంభానికి శ్రీకారం

రాష్ట్రంలో నూతన ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సంకల్పించిన సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా మే 2వ తేదీన అమరావతిలో నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, పనులకు శంకుస్థాపన చేయాల్సిందిగా ప్రధాని మోదీని చంద్రబాబు రేపటి ఢిల్లీ పర్యటనలో కోరనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా సుమారు లక్ష కోట్ల రూపాయల విలువైన పనులకు శ్రీకారం చుట్టాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.

భారీ ఏర్పాట్లు.. లక్షలాదిగా జన సమీకరణ

ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. అమరావతిలో జరగనున్న బహిరంగ సభకు సుమారు 5 లక్షల మంది ప్రజలు హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు రాష్ట్ర మంత్రి పి. నారాయణ మీడియాకు వెల్లడించారు. సభా స్థలికి ప్రజలు సులభంగా చేరుకునేందుకు జాతీయ రహదారికి అనుసంధానంగా 8 రోడ్లను, వాహనాల పార్కింగ్ కోసం 11 విశాలమైన ప్రదేశాలను గుర్తించినట్లు ఆయన తెలిపారు. సభా ప్రాంగణంలో మొత్తం మూడు వేదికలను ఏర్పాటు చేయనున్నామని, ప్రధాన వేదికతో పాటు మరో వేదికపై రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులు, మహిళలు, రాజధాని పరిరక్షణ ఉద్యమంలో అమరులైన వారి కుటుంబ సభ్యులు ఉంటారని మంత్రి నారాయణ వివరించారు. అంతేకాకుండా, హెలిప్యాడ్ నుంచి సభా వేదిక వరకు సుమారు 1.1 కిలోమీటర్ల మేర ప్రధాని మోదీ రోడ్ షో కూడా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు ఢిల్లీ పర్యటన, ప్రధానితో భేటీ అనంతరం మే 2 నాటి కార్యక్రమంపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్ట అడవుల్లో భారీ ఆపరేషన్

మొదటి పేజి తరువాయి

కేంద్ర బలగాలు) పాల్గొంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. కర్రెగుట్ట పరిసర ప్రాంతాల్లో 300 నుంచి 400 మంది మావోయిస్టులు, వీరిలో హిడ్మా సహా పలువురు అగ్రనేతలు ఉన్నారన్న పక్కా నిఘా సమాచారంతో బలగాలు ఈ ఆపరేషన్ చేపట్టాయి. మావోయిస్టులు తలదాచుకున్న ప్రాంతాలను పూర్తిగా చుట్టుముట్టి, డ్రోన్లు, హెలికాప్టర్ల సహాయంతో నిరంతరం గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. రాత్రి, పగలు తేడా లేకుండా బలగాలు అటవీ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నాయి. ఈ భారీ ఆపరేషన్‌తో భీమవరం పాడు, పూజారి కాంకేర్, పామేడు, ఊసూరు వంటి సరిహద్దు గ్రామాల్లో భయాందోళనలు, ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కాల్పుల శబ్దాలు వినిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నప్పటికీ, దీనిపై అధికారిక ధ్రువీకరణ లేదు. మరోవైపు, మావోయిస్టులు కూడా భద్రతా బలగాలను ప్రతిఘటిస్తున్నారని, అడవుల్లో భారీగా మందుపాతరలు అమర్చామని హెచ్చరికలు చేస్తున్నారని తెలుస్తోంది. మావోయిస్టులను పూర్తిగా చుట్టుముట్టామని, వారికి లొంగిపోవడం లేదా హతమవ్వడం తప్ప మరో మార్గం లేదని బస్తర్ పోలీసులు ప్రకటించినట్లు సమాచారం. దీంతో కర్రెగుట్ట ప్రాంతంలో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఉత్కంఠ నెలకొంది. అయితే, ఇప్పటివరకు ఎలాంటి ఎన్‌కౌంటర్ జరిగినట్లు అధికారిక ప్రకటన వెలువడలేదు.

## నిఘా వైఫల్యం, భద్రతా లోపంపై విచారణ చేపట్టాలి

న్యూఢిల్లీ : జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాద దాడిని కాంగ్రెస్ ఖండించింది. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ ఘటనలో నిఘా వైఫల్యం, భద్రతాలోపంపై దర్యాప్తు చేపట్టాలని కాంగ్రెస్ పేర్కొంది. ఈ ఘటనను వినియోగించుకుంటూ మత ఘర్షణలు వ్యాప్తి చేసున్న బిజెపిపై ఆగ్రహం వ్యక్తం చేసింది. బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తామని పేర్కొంది. పహల్గాంలో ఏప్రిల్ 22న జరిగిన ఉగ్ర దాడిలో 26 మంది పర్యాటకులు మరణించగా, పలువురు తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. గురువారం న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సిడబ్ల్యుసి) సమావేశమైంది. ఈ దాడిని ఖండిస్తూ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, పార్టీ నేత కె.సి. వేణుగోపాల్ హాజరయ్యారు. పాకిస్తాన్ చేసిన పిరికి, ప్రణాళికాబద్ధమైన ఉగ్ర చర్య మన గణతంత్ర విలువలపై ప్రత్యక్ష దాడి . దేశవ్యాప్తంగా భావోద్వేగాలను రెచ్చగొట్టడానికి హిందువులను ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకున్నారు. అని సిడబ్ల్యుసి తీర్మానం పేర్కొంది. ఈ ఘటనను బిజెపి అధికారిక మరియు పరోక్ష మార్గాల (సోషల్‌మీడియా) ద్వారా అసమ్మతి, అపనమ్మకం, మత ఘర్షణలు వ్యాపించేందుకు వినియోగించుకుంటోందని మండిపడింది. ఈ రెచ్చగొట్టే చర్యల దృష్ట్యా ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేసింది. "పహల్గాం అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ప్రాంతం. ఇక్కడ మూడంచెల భద్రత ఉంటుంది. కేంద్ర హెూంశాఖ పరిధిలోని కేంద్ర పాలిత ప్రాంతంలో ఇటువంటి దాడికి దారితీసిన నిఘా వైఫల్యం, భద్రతా లోపాలపై సమగ్ర విశ్లేషణ నిర్వహించడం అత్యవసరం. విస్తృత ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ ప్రశ్నలను లేవనెత్తాల్సి వుంది. దారుణంగా జీవితాలను నాశనం చేసిన కుటుంబాలకు నిజంగా న్యాయం జరిగే ఏకైక మార్గం ఇదే " అని తీర్మానంలో పేర్కొంది. భారతదేశ సమగ్రతను నిలబెట్టేందుకు, పర్యాటకులను రక్షించడానికి నిస్వార్థంగా ప్రయత్నించి అమరులైన స్థానిక గుర్రపుస్వారీ వ్యక్తి, టూరిస్ట్ గైడ్‌లకు సిడబ్ల్యుసి నివాళులర్పించింది.

## పహల్గాం ఉగ్రదాడి.. రాష్ట్రపతితో అమిత్ షా, జై శంకర్ కీలక భేటీ

దిల్లీ: పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్ - పాక్ మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరాయి. పహల్గాంలో 26మంది భారతీయుల్ని ఉగ్రవాదులు కిరాతకంగా కాల్చి చంపిన ఘటనను అత్యంత తీవ్రంగా పరిగణించిన కేంద్రం.. పాక్‌తో సింధు నదీ జలాల ఒప్పందాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు నిన్న ప్రకటించిన విషయం తెలిసిందే. అలాగే, పాక్ జాతీయులకు అన్ని వీసాలను రద్దు చేస్తున్నట్లు తాజాగా ప్రకటించింది. ఇందుకు ప్రతిగా పాక్ సైతం భారత విమానాలకు గగనతలాన్ని మూసివేయడం వంటి చర్యలు తీసుకుంది. ఇరుదేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో భేటీ కావడం కీలక ప్రాధాన్యం సంతరించుకుంది. పహల్గాం ఉగ్ర దాడి ఘటనకు సంబంధించి పలు అంశాలను ఆమెకు వివరించినట్లు సమాచారం. ఈ భేటీకి సంబంధించిన ఫొటోను రాష్ట్రపతి తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు.

కీలక దేశాల దౌత్యవేత్తలతో భేటీ..

పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ చైనా, కెనడాతో సహా జి20 దేశాల ఎంపిక చేసిన రాయబారులతో సమావేశం నిర్వహించింది. ఈ భేటీ దాదాపు 30 నిమిషాల పాటు కొనసాగినట్లు సమాచారం.

## ఏఐ, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకతపై ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు వర్క్‌షాప్




అమరావతి: 'ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ ఎమర్జింగ్ టెక్నాలజీస్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్' అంశంపై సచివాలయంలో ఉన్నతాధి కారులతో వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు హాజరై, ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, ఇతర ఎమర్జింగ్ టెక్నాలజీల ఆవశ్యకత, పాలనలో వాటి వినియోగంపైన ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. ఈ వర్క్‌షాప్‌కు సీఎస్, డీజీపీ, వివిధ శాఖల అధికారులు, కేంద్ర ఐటీ శాఖ మాజీ సెక్రటరీ చంద్రశేఖర్ హాజరయ్యారు. అలాగే వాద్వాని సెంటర్ ఫర్ గవర్నమెంట్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ సీఈవో ప్రకాశ్ కుమార్, డబ్ల్యుజీడీటీ డీన్ కమల్ దాస్‌తో సహా పలువురు నిపుణులు కూడా వచ్చారు. గుడ్ గవర్నెన్స్ కోసం ఏఐ సహా నూతన టెక్నాలజీ వినియోగం, పౌర సేవల్లో మెరుగైన ఫలితాలు సాధించడంపై ప్రధానంగా చర్చ జరిగింది. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పౌర సేవల్లో టెక్నాలజీ వాడకం, ప్రస్తుతం అనుసరిస్తున్న విధానాలు, వచ్చే ఫలితాలపై కేస్ స్టడీస్ పరిశీలన జరిగింది. ఏయే విభాగాల్లో ఎటువంటి సాంకేతికను వినియోగించవచ్చు, ప్రస్తుతం ఉన్న సమాచారం ఆధారంగా సేవల్ని ఎలా విస్తృత పరచవచ్చు అనే దానిపై నిపుణులు ప్రజంటేషన్ ఇచ్చారు. ఏఐ, ఎంఎల్, డీఎల్, చాట్ జీపీటీ, జెమిని, డేటా డ్రివెన్, ఎవిడెన్స్ బేస్డ్ గవర్నెన్స్, ఏఐ ప్లేబుక్, ఏఐ బేస్డ్ పైలెట్ ఐడియాస్ వంటి అంశాలపై ప్రత్యేక సెషన్స్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయం, విద్య, వైద్య, పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో నూతన సాంకేతిక పరిజ్ఞానం వినియోగాన్ని పలువురు నిపుణులు వివరించనున్నారు. రెండు రోజుల పాటు కొనసాగనున్న వర్క్‌షాప్‌లో మొదటిరోజు కార్యదర్శులు, రెండోరోజు విభాగాధిపతులు హాజరుకానున్నారు.

## జమ్మూలో ఎన్‌కౌంటర్... భారత జవాన్ వీర మరణం

ఢిల్లీ: జమ్మూకశ్మీర్‌లోని బసంత్‌గఢ్‌లో జరుగుతున్న ఎన్‌కౌంటర్‌లో ఓ ఆర్మీ జవాన్ మృతిచెందారు. అక్కడ ఉగ్రవాదులు ఉన్నారనే విశ్వసనీయ సమాచారంతో బలగాలు కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. దీంతో ముష్కరులు ఎదురు కాల్పులు జరిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఆర్మీ జవాన్ వీర మరణం పొందారని భద్రతా వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం అక్కడ భీకర ఎన్‌కౌంటర్ జరుగుతోంది. బేస్ క్యాంపుల నుంచి భారీ మొత్తంలో స్పాట్‌కు అదనపు బలగాలను ఆర్మీ అధికారులు తరలిస్తున్నారు. మరోవైపు కశ్మీర్ పర్యాటక రంగం పరిరక్షణకు కేంద్రం చర్యలు ముమ్మరం చేసింది. ఇక, తాజా ఉగ్రదాడి నేపథ్యంలో పర్యాటక ప్రాంతాల్లో భద్రత అవసరమని ఉన్నతాధికారులు కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షాకు వివరించారు. దాంతో ఆర్మీ, పారా మిలటరీ బలగాలను అన్ని ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో శాశ్వతంగా మోహరిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

## అరేబియా సముద్రంలో అలజడి.. భారత్ విజయవంతంగా సీస్కిమ్మింగ్ పరీక్ష..!

ఇంటర్నెట్‌డెస్క్: భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన వేళ కీలక పరిణామాలు చోటు చేసుకొంటున్నాయి. నౌకదళం పూర్తిగా అప్రమత్తతతో ఉంది. తాజాగా గైడెడ్ మిసైల్ డెస్ట్రాయర్ ఐఎన్ఎస్ సూరత్ తొలిసారి గగనతలంలో వస్తున్న లక్ష్యాన్ని అత్యంత కచ్చితత్వంతో ఛేదించింది. ఈ మేరకు నౌకాదళం వీడియోను విడుదల చేసింది. సీ స్కిమ్మింగ్ టార్గెట్‌ను కచ్చితమైన సమన్వయంతో విజయవంతంగా ఛేదించినట్లు వెల్లడించింది. సముద్ర మార్గంలో రాడార్లను తప్పించుకోవడానికి నీటిపై అతి తక్కువ ఎత్తులో వచ్చే డ్రోన్లు, క్షిపణులు వంటి వాటిని సీస్కిమ్మింగ్ టార్గెట్‌లుగా పేర్కొంటారు. ఐఎన్ఎస్ సూరత్, వివిధ రకాల మిలటరీ ప్లాట్‌ఫామ్‌లతో కలిసి లక్ష్యాన్ని ట్రాక్ చేస్తూ ధ్వంసం చేసింది. ఇక టార్గెట్‌పైకి మీడియం రేంజ్ సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్ (ఎంఆర్-ఎస్ఏఎం) ను వినియోగించారు.

పాక్ క్షిపణి పరీక్షలకు సిద్ధమైన వేళ..

పహల్గాం ఉగ్రదాడితో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన నేపథ్యంలో తాము ఉపరితలంపై నుంచి ఉపరితలంపైకి ప్రయోగించే క్షిపణి పరీక్షలు నిర్వహిస్తామంటూ పాక్ మిలటరీ నోటమ్ (నోటీస్‌టు ఎయిర్‌మన్) విడుదల చేసింది. ఈ పరీక్షలు 24, 25 తేదీల్లో చేపడతామని వెల్లడించింది. అదే సమయంలో ఐఎన్ఎస్ సూరత్ సరికొత్త మైలురాయిని చేరే సీస్కిమ్మింగ్ పరీక్షను నిర్వహించడం గమనార్హం. వాస్తవానికి సర్ఫేస్ టు సర్ఫేస్ క్షిపణులపై ఎంఆర్-ఎస్ఏఎంలు ప్రభావవంతంగా పనిచేస్తాయి.

కర్వార్‌లో విక్రాంత్..

విమానవాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్ అరేబియా సముద్రంలోకి వచ్చింది. ఉపగ్రహ ఛాయా చిత్రాలు దీనిని ధ్రువీకరించాయి. ప్రస్తుతం కర్ణాటకలో కార్వార్ పోర్టు సమీపంలో ఇది గస్తీ కాస్తోంది. కాకపోతే కొన్ని వారాల ముందే అనుకొన్న ప్రణాళిక ప్రకారమే దీని మోహరింపు జరిగిందని చెబుతున్నా.. పహల్గాం దాడి వేళ ఈ సమాచారం బయటకు రావడం గమనార్హం. ఇప్పటికే దౌత్య విభాగంలో పాక్‌తో సంబంధాలను భారత్ మరింత తగ్గించుకొంది.

## 'ప్రపంచానికి దారిచూపేలా భారత్ సమ్మిట్ 2025'

హైదరాబాద్: ఈ సమ్మిట్ లో ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల నుంచి 450 మందికి పైగా ప్రతినిధులు పాల్గొననున్నారు. అంతేకాక 100కు పైగా ప్రగతిశీల రాజకీయ పార్టీలు, 40 నుంచి 50 మంది వరకు మంత్రులు, మరో 50 మంది వరకు ఎంపీలు, సెనేటర్లు ఈ సమావేశానికి హాజరు కానున్నారు. అయితే తాజాగా భారత్ సమ్మిట్ 2025 కు తగిన ఏర్పాట్లు పూర్తయినట్లు రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. ఇందుకు సంబంధించిన వీడియోను తన అధికారిక ఎక్స్ ఖాతాలో రాష్ట్ర ప్రభుత్వం పోస్ట్ చేసింది. ప్రపంచానికి దారి చూపేలా భారత్ సమ్మిట్ 2025 అని క్యాప్షన్ ఇచ్చింది. ఇక హైదరాబాద్ వేదికగా నిర్వహించబోయే భారత్ సమ్మిట్ 2025 అనేది చరిత్రలో నిలిచిపోతుందని తాజాగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. భారత్ సమ్మిట్ ద్వారా తెలంగాణకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని భట్టి అన్నారు. సమ్మిట్ నిర్ణయాలను తెలంగాణలో అమలు చేస్తామని.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచ ప్రతినిధులకు పరిచయం చేస్తామని తెలిపారు. దీంతో ఈ సదస్సుపై సర్వాత్రా ఆసక్తి నెలకొంది. 100కు పైగా దేశాల నుంచి 400మందికి పైగా రాజకీయ, ఆర్థిక ,సామాజిక స్థితిగతుల లో నిష్ణాతులైన వారు సమ్మిట్ కు హాజరవుతారని సమాచారం. రాజకీయ పార్టీలకు చెందిన అంతర్జాతీయ ప్రముఖులు, నిపుణులు ఈ సదస్సులో పాల్గొననున్నట్లు సమాచారం. ఈ సదస్సులో అంతర్జాతీయ న్యాయం, సమానత్వం అంశాలపై ద్వైపాక్షిక, సైద్ధాంతిక చర్చలు జరుగుతాయి. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు ప్యానెల్ చర్చలు ఉంటాయి. ఏప్రిల్ 25 తేదీన హైదరాబాద్ డిక్లరేషన్ ను ఆవిష్కరించనున్నారు.

జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక
శుక్రవారం -25 -ఏప్రిల్-2025

## పంటల,నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని



పుట్లూరు ( జనం రిపోర్టర్ ) : ప్రభుత్వాన్ని కోరుతూ ఈరోజు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో పుట్లూరు మండల తహసిల్దార్ ,కి వినతిపత్రం ఇవ్వడం జరిగినదిఈసందర్భంగా రైతు సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వీటి రామాంజనేయులు, రైతు సంఘం పుట్లూరు కార్యదర్శి సత్తార్ గోపాల్ యాదవ్, మండల అధ్యక్షుడు ఎన్.గోపాలకృష్ణ, మాట్లాడుతూ గత నెల 22వ తేదీ సాయంత్రం పుట్లూరు మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో కురిసిన అకాల వర్షాలకు ఈదురు గాలులకు అరటి, దానిమ్మ, బొప్పాయి, మొక్కజొన్న, తదితర రకాల పంటలు రైతులకు చేతికందే, కోత సమయంలో పంటలు నష్టపోవడం జరిగినది నష్టపోయిన పంటలను చూసి తట్టుకోలేక పలువురు రైతులు ఆత్మహత్య ప్రయత్నాలు కూడా చేయడం జరిగినది ,ప్రభుత్వం మేము రైతులను ఆదుకుంటామంటూ రైతులకు హామీ ఇవ్వడం జరిగినది ఈ సందర్భంగా వివిధ గ్రామాలలో పంటలు నష్టం జరిగిన ప్రదేశాలలో క్షేత్రస్థాయిలో మండల స్థాయి అధికారులు పంటలను నష్టాలను అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపిన కూడా ఇంతవరకు రైతులకు ఎలాంటి సహాయసహకారాలు అందలేదు ప్రభుత్వం వెంటనే స్పందించాలి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఇప్పటికే పంటలు సాగు చేయడానికి పలువురు రైతులు అనేక రూపాలలో ప్రైవేటు వ్యక్తుల దగ్గర అప్పులు చేసి తిప్పలు పడుతూ పంటలు సాగు చేసిన సందర్భాలు ఉన్నాయి ఇలా అకాల వర్షాలకు పంటలు చేతికందే సమయానికి నేలపాలు కావడంతో రైతులు ధైర్యాన్ని కోల్పోతున్నారు కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించాలి గతంలో ఎన్నికల సమయంలో రైతాంగాన్ని ఆదుకుంటామంటూ అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తాము అని మేము అధికారంలోకి వస్తే అంటూ కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను కూడా వెంటనే నెరవేర్చాలని, ప్రతి రైతుకు పెట్టుబడి సహాయం కింద 20 వేల రూపాయలు ఇస్తామంటూ ప్రకటించి కూడా ఇంతవరకు ఏ రైతుకు కూడా ఎలాంటి సహాయ సహకారాలు ఇవ్వకపోవడం చాలా బాధాకరం, ఇప్పటికైనా స్పందించాలి, లేని పక్షాన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేయడానికి కూడా సిద్ధమవుతామని కూడా తెలియజేస్తున్నాం ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎన్ గోపాలకృష్ణ రైస్ సంగం మండల ప్రధాన కార్యదర్శి సత్తార్ గోపాల్ యాదవ్, రైతు సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ చిన్న కుళ్లాయప్ప, మండల ఉపాధ్యక్షుడు బి చిన్న కృష్ణుడు యాదవ్, మండల కమిటీ నాయకులు బి ఓబుల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారుఇట్లు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పుట్లూరు మండల సమితి

## గ్రామాలు దేశానికి పట్టుగొమ్మలు




నిజాంపట్నం ( జనం రిపోర్టర్ ) : గ్రామాలు దేశానికి పట్టుబొమ్మలని గ్రామాల అభివృద్ధి చెంది తేనె దేశం అభివృద్ధి చెందుతుందని ఎందరో మహానుభావులు తెలియజేశారని ఎంపీడీవో నాగలక్ష్మి తెలియజేశారు గురువారం నిజాంపట్నం మండలంలో ఏప్రియల్ 24 తారీఖున జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు ఎంపీడీవో ఎన్ నాగలక్ష్మి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగినది .. ఈ సందర్భంగా అంబేద్కర్ కు మరియు జాతిపిత మహాత్మా గాంధీ కి ఎంపిడిఓ పూలమాలలు వేసి వారి కీర్తిని కొనియాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించి అన్ని వర్గాల ప్రజలకు రాజకీయం ద్వారా పంచాయతీలు అభివృద్ధి చెందేలా చేసిందన్నారు దీని కారణంగా అన్ని వర్గాల ప్రజలు గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేశారని కృషి చేస్తున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏ పీ ఎం డి మస్తాన్ రావు , టీ లక్ష్మీ కాంతమ్మ ఎంపీటీసీ సభ్యులు నాజర్ ఖాన్ నిజాంపట్నం సర్పంచ్ కట్ట పోలేరమ్మ మరియు పంచాయతీ కార్యదర్శులు రమేష్ , జమీర్ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు

## వేటపాలెం ఎం.పీ.డీ.వో మీద ఫిర్యాదు చేసిన.. అమీర్



పొదిలి ( జనం రిపోర్టర్ ) : ఈరోజు ప్రకాశం జిల్లా ఒంగోలులో జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఉప కార్య నిర్వహణ అధికారి బి. బాలమ్మ గారిని కలిసివేటపాలెం మండల . రాజేష్ బాబు గారి వలన దివ్యాంగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు విచారించి జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం చర్యలు తీసుకొవలని కోరిన మదర్ తెరిసా దివ్యాంగుల సేవాసమితి అధ్యక్షులు సయ్యద్. అమీర్ హంజా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్ పొందుతున్న దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ రీ వెరిఫికేషన్ జరుపుతున్నారు దానిలో భాగంగా వేటపాలెం మండలంలోని వివిధ కేటగిరీల వారీగా ఉన్న శారీరక, అంధులు, బధిరులు, మరియు మానసిక దివ్యాంగులకు సదరం సర్టిఫికెట్ రీ వెరిఫికేషన్ ప్రక్రియను జరిపించుటకు ఆదేశించి ఉన్నారు ఆ క్రమంలోనే ప్రతి ఒక్కరికి వైద్య పరీక్షలకు హాజరు కమ్మని నోటీస్ ఇవ్వటం జరుగుతుంది అయితే తేదీ.23.04.2025 న కొత్తపేటలోని ఒక దివ్యంగా సోదరికి ఉదయం సచివాలయం నుండి ఒక ఫోను ద్వారా మీరు 9 గంటలకు చీరాల ఏరియా వైద్యశాలలో వైకల్య నిర్ధారణ పరీక్షలకు హాజరవ్వాలని దానికి సచివాలయం దగ్గరకు వచ్చి నోటీస్ తీసుకువెళ్లాలని చెప్పడం జరిగింది. తొమ్మిది గంటలకు హాజర అవ్వాలి అని చెప్పి 10 గంటలకు ఫోను ద్వారా తెలపటం దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయటమే ఈ నోటీసు ఇచ్చినది వేటపాలెం ఎంపీడీవో గారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నాలుగు రోజులు ముందుగా దివ్యాంగులకు నోటీసులు ఇవ్వమని ఆదేశాలు ఉన్న అప్పటికప్పుడు నోటీస్ ఇచ్చి దివ్యాంగులను తీవ్ర ఇబ్బందులతో పాటు ఒత్తిడికి గురి చేస్తున్నారు ఒక్కో సచివాలయం వారైతే అసలు సమాచారాన్ని ఇవ్వడం లేదు దీనిని పర్యవేక్షించాల్సిన వేటపాలెం ఎం.పీ.డీ.వో రాజేష్ బాబు గారు దివ్యాంగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారు గతంలో కూడా కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు చేసుకున్న దివ్యాంగులకు 5% రిజర్వేషన్ అమలుపరచమని ఆదేశాలు ఉన్న ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి కాకుండా వారికి నచ్చిన వారికి రుణాలు ఇచ్చే విధంగా చర్యలు చేపడుతున్నారు. ఇది ఎంత మాత్రం మంచిది కాదు ఇటువంటి సంఘటనలు మరలా పునరావృతం కాకుండా ఎంపీడీవో గారి మీద వెంటనే చర్యలు తీసుకోవాలని జాతీయ దివ్యాంగుల హక్కుల చట్టం 2016 ప్రకారం దివ్యాంగులకు వారి ఆత్మ గౌరవాన్ని, హక్కులను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరటం జరిగింది. కలిసిన వారిలో నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ కాలేషా, మదర్ తెరిసా బాపట్ల జిల్లా అధ్యక్షులు సయ్యద్. రసూల్, బా ణావత్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ వ్యవసాయ
## కార్మిక సంఘం బహిరంగ సభను జయప్రదం చేయండి



ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత సమావేశాలను జయప్రదం చేయండి వనపర్తి జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర విస్తృత సమావేశాల సందర్భంగా ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామంలో గోడపత్రిక విడుదల చేశారు .నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో ఈనెల 26 ,27 తేదీలలో జరుగుతున్నాయని మొదటి రోజు వ్యవసాయ కూలీల ర్యాలీ బహిరంగ సభ ఉంటుంది ఈ బహిరంగ సభకు అఖిల భారత అధ్యక్ష కార్యదర్శులు బి వెంకట్ , విజయ రాఘవన్ , సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం , రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ , సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి నాగయ్య ఆర్ వెంకట్ రాములు హాజరవుతున్నారు. ఈ బహిరంగ సభలో వ్యవసాయ కూలీలకు అందరికీ ఆత్మీయ భరోసా 12000 ఇవ్వాలని కూలీలకు కనీస వేతనం అమలు చేయాలని రోజు కూలి 600 ఇవ్వాలని సంవత్సరానికి 200 పని దినాలు కల్పించాలని భూమి లేని వ్యవసాయ కూలీలకు ప్రభుత్వ భూములు పంచాలని ఈ బహిరంగ సభ నడుస్తుంది కావున కూలీలు అంత పెద్ద ఎత్తున హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.

## లింగాపూర్ లో ఉపాధి హామీ కూలీల నిరసన....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 24. సామాజిక సేవకుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకుడు నిమ్మరాజుల రవి ఆధ్వర్యంలో.. ఉపాధి హామీ కూలీలతో సమావేశ మయ్యారు. మున్సిపల్ కార్పొరేషన్ లో విలీన ప్రక్రియ నేపథ్యంలో జీవో విడుదల చేసి ఉపాధి హామీ పనులు నిలిపివేయాలని, ఆర్డర్ చేయడంతో ఉదయం పని కోసం వెళ్లిన కూలీలు అక్కడే నిరసనకు దిగారు. కూలీలంతా ఏకమై ప్రభుత్వం మీద ఆందోళన వ్యక్తం చేశారు, మమ్మల్ని నమ్మించి మోసం చేశారని అభివృద్ధి పేరుతో గ్రామాన్ని, గ్రామ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో హామీ ఇచ్చి మాట తప్పారని వారంతా తీవ్ర భావద్వేగానికి లోనయ్యారు. నిమ్మరాజుల రవి మాట్లాడుతూ, గ్రామాన్ని మున్సిపల్ లో విలీనం చేయడం వల్ల ఉపాధి పోవడంతో పాటు ఇంటి పన్నులు, కరెంటు బిల్లులు అధికంగా చెల్లించవలసి వస్తుందని, ఇంటి నిర్మాణ పరిమిషన్ల కోసం మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తుందని, మున్సిపల్ కార్యాలయానికి వెళ్లాలంటే దూర భారం,వ్యయ ప్రయాసలకు గురి అవు తామని, ఇప్పటికే సింగరేణికి రైతులు దాదాపు 980 ఎకరాలు పంట భూములను అప్పజెప్పడంతో వ్యవసాయ ఉత్పత్తి కోల్పోయామని, ఇప్పటికీ వ్యవసాయ కూలీ పనుల కోసం ఇతర గ్రామాలకు, ఇతర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తుందని, అధిక శాతం ప్రజలు నిరుపేద కుటుంబాలకు చెందినవారు ఈ గ్రామంలో ఉన్నారని, కనీసం ఎలాంటి ప్రజా భిప్రాయ సేకరణ చేయకుండా విలీనం చేయడం అన్యాయమని వారన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు దయచేసి ఇప్పటికైనా విలీన ప్రక్రియను ఆపి జీవోను వెనక్కి తీసుకోవాలని, తిరిగి గ్రామపంచాయతీగా కొనసాగించాలని, వారందరూ ఎమ్మెల్యే ని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శాస్త్రోత్తంగా హసన్‌పర్తిలో మహంకాళీ
## మాత జీర్ణీదరణ,నూతన ఆలయ నిర్మాణ శంకుస్థాపన



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్ పర్తి పట్టణ కేంద్రంలో గల ఉజ్జయిని మహంకాళి అమ్మవారి జీర్ణోదరణ మరియు నూతన ఆలయ నిర్మాణం కొరకు శంకుస్థాపన పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పౌరోహితులు దహగం రమేష్ శర్మ మాట్లాడుతూ వాస్తుకు విరుద్ధంగా



ఆలయం ఉండడం మూలంగా గ్రామం యొక్క క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఆలయ పునర్నిర్మాణం చేయడం జరుగుతుందని దాతలు ముందుకు వచ్చి వారి సహాయ సహకారాలు అందించాలని తెలియజేస్తూ ఈ కార్యక్రమం విజయవంతమైయ్యేటట్టు చూడవలసిన బాధ్యత ప్రజలపై ఉందని తెలియజేశారు.ఈ సందర్భంగా హసన్ పర్తి 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో జీవించాలని,గ్రామ అభివృద్ధిని కాంక్షిస్తూ ఈ కార్యక్రమానికి పూనుకున్నట్టు తెలియజేశారు.గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పిట్టల కుమారస్వామి మరియు ప్రధాన కార్యదర్శి జన్ను కిషన్ గారు సంయుక్తంగా మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాలు అభివృద్ధి చెందిన హసన్ పర్తి అనుకున్నంతగా అభివృద్ధి చెందడం లేదని ప్రజలు ఆవేదనతో ఉన్నారని గ్రామ దేవతలను కొలుచుకోవడం వల్ల వాస్తు ప్రకారం దేవాలయం నిర్మాణం మరియు ఉజ్జయిని మహంకాళి, హనుమాన్, శివుడు,కాలభైరవుడు మొదలగు దేవతలను పునర్ ప్రతిష్టాపించుకోవడం వల్ల గ్రామం సుభిక్షంగా ఉంటుందని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లుతారని తెలియజేస్తూ గ్రామ ప్రజల దాతల సహాయ సహకారంతో ఆలయ నిర్మాణానికి పూనుకున్నామని మరియు హసన్ పర్తి బొడ్రాయి పునర్ ప్రతిష్టాపన కూడా నవంబర్ 24,25,26 తేదీలలో నిర్వహించబడుతుందని తెలియజేశారు.పెద్ద మనసుతో ప్రజలందరూ సహకరించి ఆలయ నిర్మాణము,బొడ్రాయి పునర్ ప్రతిష్టాపన విజయవంతానికి కృషి చేయాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ సభ్యులు,ముదిరాజ్ కుల సంఘం అధ్యక్షులు శీలం పృథ్వీరాజ్ యాదవ సంఘం అధ్యక్షుడు మారం సుధాకర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు పాపిశెట్టి శ్రీధర్,రజక సంఘం అధ్యక్షులు గోపరాజు ఉదయ్ కుమార్,చేనేత పారిశ్రామిక సంఘం అధ్యక్షులు మాటేటి భాస్కర్,ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చకిలం రాజేశ్వరరావు,గాంధీనగర్ అధ్యక్షులు దీకొండ బిక్షపతి తదితర కుల సంఘాల పెద్దలు నాయకులు నగర ప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి
## ఆలయ పునర్ నిర్మాణానికి 20,116 రూపాయల విరాళం



ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్ల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి గురువారం 20,116 విరాళం అందించడం జరిగింది. ఈ విరాళాన్ని గ్రామ పెద్దలు చంద్రశేఖర్ రెడ్డికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు అశోక్ భూపాల్ యాదవ్ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి దేవాలయాల పునర్ నిర్మాణానికి చేయూతనివ్వడం అభినందనీయమన్నారు. ఇప్పటికే ఆయన సర్వ మండలంలో ఎన్నో గుడిల నిర్మాణాన్ని చేపట్టాలని అదేవిధంగా తమ గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయ పున్న నిర్మాణానికి సహాయం చేయడం సంతోషాన్ని ఇచ్చింది అన్నారు. ఈ కార్యక్రమంలో, రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్, యువమోర్చా నాయకులు అశోక్ నంద, కిసాన్ మోర్చా నాయకులు మహేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు నీలా రెడ్డి, కె అశోక్ కుమార్. తదితరులు పాల్గొన్నారు.

## అక్బర్ నగర్, కుందనపల్లి అధైర్య పడదు
## మీకు అండగా నేనున్నాను ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 24. ఇటీవల రామగుండం ఎన్ టి పి సి నుండి వెళ్లే బూడిద పైప్‌లైన్ పగిలిపోవడం వల్ల జరిగిన సమస్యపై నాకు తీవ్ర విచారం కలిగింది. ఇది మొదటిసారి కాదు, ఈ సమస్య ఎప్పటి నుండో పునరావృతమవుతోంది. ఈ ఘటనలో బాధపడిన ప్రజలందరికి నేను విచారణ వ్యక్తం చేస్తున్నాను అని అన్నారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ తో, ఎన్ టి పి సి అధికారులతో, ఇతర సంబంధిత అధికారులతో మాట్లాడడం జరిగిందని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ తెలిపారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం నేను జిల్లా కలెక్టర్ , ఇతర ఉన్నతాధికారులతో చర్చించాను. అక్కడ రిటర్నింగ్ వాల్ నిర్మించాల్సిన అవసరం ఉంది. ఇది భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా నివారించగలదు. ఇంట్లోకి నీళ్లు ప్రవేశించి నష్టపోయిన కుటుంబాలకు తగిన నష్టపరిహారం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి, ఇప్పటికే నేను ఈ విషయాన్ని కేంద్ర చైర్మన్ కి, మా ఎంపీ గడ్డం వంశీ కృష్ణ కి, సంబంధిత మంత్రివర్గానికి తెలియజేశాను. సమస్యపై సమర్థవంతమైన చర్యలు తీసుకునేలా అనుసంధానం చేస్తున్నాను అని తెలిపారు.

## వృద్ధులకు మజ్జిగ, వాటర్ ప్యాకేట్స్ పంపిణీ చేసిన
## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు మహిళా సెక్రటరీ గుడిపల్లి వాణి.



గుంటూరు( ( జనం రిపోర్టర్ ) : గుంటూరు తూర్పు నియోజకవర్గం 56 వ డివిజన్ నెహ్రూనగర్ 7వలైన్ ప్రాథమిక పాఠశాల నందు 70 సంవత్సరాల వయస్సు గల వృద్ధులందరికి పీఎం జేఏవై స్కీమ్ ను ఆధార్ కార్డు చూసి పీఎంజేఏవై కార్డు ను రిజిష్టర్ చేసిన మెడికల్ అధికారులు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన వృద్ధులందరికి మజ్జిగ ప్యాకేట్స్,వాటర్ అందజేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు మహిళ సెక్రటరీ గుడిపల్లి



వాణి, నాగేశ్వరావు,యద్దల రమేష్,అరవపల్లి శ్రీను,గుడిపల్లి నవీన్ కృష్ణ కన్న అడ్వకేట్, బిట్రగుంట నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.పిఎంజేఏవై స్కీమ్..ఒక్కో కుటుంబానికి ఉచితంగా రూ.ఐదు లక్షల హెల్త్ ఇన్సూరెన్స్. ఆరోగ్య బీమా కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర మరియు కూటమీ ప్రభుత్వం పథకాన్ని తీసుకొచ్చింది. ఈ స్కీమ్ ద్వారా ఉచితంగా ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ కల్పిస్తోంది. 70 ఏళ్ళు పైబడిన సీనియర్ సిటిజనులు ఆస్పత్రిలో చేరినప్పుడు 25 రకాల హెల్త్ ప్యాకేజీలను అందిస్తోంది.లి చికిత్సకు సంబంధించిన ప్రీ, పోస్ట్ హాస్పిటలైజేషన్ వంటి అన్ని ఖర్చులను దీనిలో చేర్చారు.

## ఉగ్రమూకల దాడి హేయమైన చర్య:- కందుల వేణు వర్ధన్



పొన్నూరు ఏప్రిల్ 24. జనం రిపోర్టర్:జమ్మూ కాశ్మీర్ లో పర్యటకుల పై ఉగ్రమూకల దాడి హేయమైన చర్యగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, అఖిల భారత గౌడ సంఘం గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ అన్నారు. గురువారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ కాశ్మీర్ లోని బైసరన్,పహాల్గామ్ , అనంత్ నాగ్ లలో అమాయక పర్యాటకులు స్థానికులపై ఉగ్రవాదులు దాడి దిగటం దారుణంగా ఉందనీ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు .26 మందిని పోట్టన పెట్టుకున్న వారికి కనీసం మానవత్వం లేదన్నారు. కాశ్మీర్ ఆతిథ్యం భారతజాతి స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా ఈ సంఘటన ఉందన్నారు. ప్రాణాలతో బైటపడి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని కందుల వేణు వర్ధన్ ఆకాంక్షించారు .దాడి చేసిన వారితో పాటు కుట్ర వెనుక ఉన్న వారిని తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కందుల వేణు వర్ధన్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## జి. జి .హెచ్.లో
## పలు సేవల సర్వీస్ బ్లాక్ ముదాయం అందుబాటులోకి



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : ప్రభుత్వ సమగ్ర వైద్యశాల గుంటూరు నందు రోగుల సహాయార్థం పలు సేవలను ఒకే భవన సమదాయమందు అందుబాటులో ఉంచుట కొరకు తలపెట్టిన సర్వీస్ బ్లాక్ కు సంబంధించి జనవరి 2025 సంవత్సరంలో ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న సర్వీస్ బ్లాక్ నిర్మాణం కొరకు కేంద్ర మంత్రివర్యులైన పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ గుంటూరు సభ్యులైన ప్రముఖ పారిశ్రామికవేత్త మరియు సేవ మూర్తి అయిన తులసి రామచంద్ర ప్రభు దాదాపు పది కోట్ల వ్యయంతో కూడుకున్న ఈ సర్వీస్ బ్లాక్ నిర్మాణాన్ని పూర్తిచేసి ఉపయోగం లో తెచ్చేందుకు గాను మొత్తం నిర్మాణ వ్యయాన్ని తులసి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ భరిస్తుందని ఇది ఒక సామాజిక బాధ్యతతో పూర్తి నిబద్ధతతో నిర్వహిస్తుందని ముందుకు రావడం జరిగింది. దీనికి సంబంధించి జనవరిమాసంలో జీవో నెంబర్ 11 ప్రభుత్వం రిలీజ్ చేయడం జరిగింది. కాగా దీనికి సంబంధించి అన్ని పర్మిషన్లు పూర్తి చేసుకొని ఈరోజు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ డి ఎస్ వి ఎల్ నరసింహం గారు ఎస్ ఎస్ వి రమణ సూపర్నెంట్ గవర్నమెంట్ జిల్లా హాస్పిటల్ గుంటూరు మరియు యోగేష్ చంద్ర తులసి గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ ముగ్గురు కూడాను డిఎంయు వారి కార్యాలయంలో మెమొండమ్ ఆఫ్ అండర్స్టాండింగ్ (%మీఖ%) ను అంగీకరించి మార్చుకోవడం జరిగింది. ఇకమీద సర్వీస్ బ్లాకు సంబంధించిన నిర్మాణ కార్యక్రమాలు మొదలు పెడతామని ఈ సందర్భంగా తులసి సీడ్స్ ప్రైవేటు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అయిన శ్రీ యోగేష్ చంద్ర తెలిపారు. తులసి సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క దాతృత్వ సుభావానికి గాను శ్రీ యోగి చంద్ర డి.ఎం. ఇ డాక్టర్ డి ఎస్ వి ఎల్ నరసింహం మరియు సూపర్నెంట్ డాక్టర్ ఎస్ ఎస్ వి రమణ సన్మానించి వారి యొక్క గౌరవం తెలియజేశారు. ఈ యొక్క భవనాని 18 నెలల్లోగా పూర్తి చేసి అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు దీనికి కాను పూర్తి సహకారాన్ని ప్రభుత్వ సమగ్ర వైద్యశాల అందచేస్తుందని సూపఇంటెండెంట్ తెలియజేశారు .ఈ కార్యక్రమంలో హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ కుమార్ మరియు పెమ్మసాని చంద్రశేఖర్ టీం నుండి వివేక్ పాల్గొన్నారు.

## బులియన్ మర్చంట్ నూతన కార్యవర్గం ఎన్నిక..



పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : ది పొన్నూరు బులియన్ మర్చంట్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక స్థానిక బులియన్ మర్చంట్ అసోసియేషన్ హాల్ లో గురువారం జరిగింది.సమావేశంలో నూతన అధ్యక్షునిగా సంకా మల్లికార్జునరావు, కార్యదర్శిగా షేక్ బాజీ బాబా( అలీషా), ట్రెజరర్ గా ఎండి ఖాసీం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితోపాటు కార్యవర్గ సభ్యులను త్వరలో ఎన్నుకోవడం జరుగుతుందని అధ్యక్షులు సంకా మల్లికార్జునరావు తెలిపారు. ఈ సందర్భంగా సంకా మల్లికార్జునరావు మాట్లాడుతూ పొన్నూరు బులియన్ మర్చంట్ అసోసియేషన్ సభ్యుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తానని తెలిపారు. అసోసియేషన్ నూతన భవన నిర్మాణంలో అందరి సహకారంతో తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తిరిగి తనను అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సభ్యులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు, ట్రెజరర్లను అసోసియేషన్ సభ్యులు పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హాజీ సయ్యద్ ఖయ్యూం, అల్ హాజ్ బాబు సాహెబ్, షేక్ మక్బూల్, షేక్ బాజ్జి ,ఆలపాటి ఓంకారనాథ్, షేక్ షపయతుల్లా, వి. లక్ష్మణమూర్తి, సయ్యద్ గౌస్ , సమద్ బుజ్జి, ఎస్ ప్రసన్న రావు, బి ప్రదీప్, షేక్ బర్కత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మేనం శ్యామ్ అరెస్ట్ - అప్రజాస్వామీకం!!

### ప్రజాస్వామ్యంలో జరుగుతున్న ప్రతి విషయాన్ని జర్నలిస్టులు అడుగుతే తప్పేంటి..!!
### ప్రశ్నిస్తే దాడులు అరెస్టులు తప్పవా ! చట్టం ఎవరికి తలవంచుతుంది
### టి యు డబ్ల్యు జే హెచ్143
### టెంజు) వికారాబాద్ జిల్లా జనరల్ సెక్రటరీ గణపురం శ్రీనివాస్..!!



వికారాబాద్ జిల్లాప్రతినిధి: ( జనం రిపోర్టర్ ) : నేటి ప్రపంచంలో ప్రశ్నిస్తున్న జర్నలిస్టులకు రక్షణ లేకుండా పోతుంది. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట హెచ్ 143 (టెంజు) ఎలక్ట్రానిక్ మీడియా వికారాబాద్ జిల్లా జనరల్ సెక్రెటరీ ఘనపురం శ్రీనివాస్ మాట్లాడుతూ ... సమాజానికి , ప్రజలకు కావలసిన అవసరం ఉన్న మెసేజ్ ఇస్తే , ప్రజలను మేల్కొల్పితే ఏదో తప్పు చేసినట్టు అరెస్టు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రశ్నిస్తున్న మేనం శ్యామ్ జర్నలిస్ట్ పై అక్రమ అరెస్టు అప్రజాస్వమికం సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై గొంతెత్తి నిరంతరం తన గొంతుకై పోరాడుతున్న మేనం శ్యామ్ పై రాజకీయ ఉద్దేశంతోనే కక్ష సాధింపుకు పాల్పడడం దుర్మార్గమని ఇట్టి చర్యను తెలంగాణ సమాజం మొత్తం చూస్తుందని, అక్రమ కేసులు నమోదు చేయడం , ప్రశ్నిస్తే దాడులు అరెస్టు లు తప్పవా , స్టేజ్ మీద రాజకీయ నాయకులు ఉపన్యాసం ఇస్తూ సమాజంలో ప్రతి విషయాన్ని ప్రశ్నించాలని చెప్పడం హాస్యాస్పదం నాడు ప్రశ్నిస్తే సంకెళ్లు అరెస్టులు తప్పట్లేదు , ఏదైనా సమస్య వస్తే సంబంధిత వ్యక్తులకు న్యాయం చేయాలని కోరుతే నన్నే ప్రశ్నిస్తవా ! నాకు చెప్పే స్థాయి వుందా నీకు అని బెదిరిస్తు మాట్లాడుతూ పైగా అక్రమ కేసులు పెట్టి నిర్బంధించాలని చూడడం ప్రజాస్వామ్యంలో కరెక్టు కాదని , చట్టం ఎవరికి చుట్టంలా పనిచేస్తుందో ప్రజలు అన్ని గమనిస్తున్నారని త్వరలో అన్ని బయట పెడతారని నిజమైన జర్నలిస్ట్ అన్యాయాన్ని , అక్రమాలను ప్రశ్నిస్తూ వుంటారని అలాంటి వ్యక్తే మేనం శ్యామ్ ఉత్తమ జర్నలిస్టుగా గుర్తింపు పొందిన వ్యక్తి , బ్లాక్ మెలింగ్ చేసే వ్యక్తి కాదాని తనకు తెలంగాణ సమాజంలో మంచి పేరు ఉన్న వ్యక్తి మెనం శ్యామ్ అని గుర్తు చేశారు. ప్రశ్నిస్తున్న జర్నలిస్టులకు అరెస్టులు తప్పవని ప్రజాస్వామ్యంలో అరెస్టులతో గొంతునొక్కే ప్రయత్నం చేస్తే సహించేది లేదని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## పురుషోత్తపట్నం ముత్యాలమ్మ దేవాలయానికి గొంగడి త్రిష 2 లక్షలు వితరణ



ఎటపాక ( జనం రిపోర్టర్ ) : అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలం, పురుషోత్త పట్న గ్రామంలో గ్రామదేవతల ఆలయాల పునర్ వ్యవస్థీకరణలో భాగంగా ముత్యాలమ్మ తల్లి ఆలయానికి 2 లక్షల రూపాయలను వితరణగా ఇవ్వడం జరిగింది. గొంగడి త్రిష తన తాతగారైన కేతిరెడ్డి గురువారెడ్డి పేరు మీద ముత్యాలమ్మ గుడి ఉన్నది కావున వాళ్ల తాత పేరు నిలబడటం కోసం తన తండ్రి గొంగడి రామిరెడ్డి



గారి సహాయంతో తన అన్న గొంగడి వెంకటరామిరెడ్డి చేతుల మీదగా ముత్యాలమ్మ దేవాలయం ఎదురుగా ఊరి పెద్దలకి 2 లక్షల రూపాయలను అందజేయడం జరిగింది. ...క్రికెట్ రంగం లో అంతర్జాతీయ స్థాయిలో



పేరు ప్రక్యాతులు తెచ్చుకున్నా సొంత ఊరు పట్ల తనకు ఉన్న అభిమానానికి పురుషోత్తపట్నం గ్రామ ప్రజలు...పురప్రముఖులు ఈ సందర్భంగా గొంగడి త్రిష ను,తండ్రి గొంగడి రామిరెడ్డి ని అభినందించారు. పురుషోత్తపట్నంలోని గ్రామదేవతల ఆలయాల పునర్వ్యవస్థీకరణలో ఈరోజు సంప్రోక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సంరక్షణ కార్యక్రమంలో పురుషోత్తపట్నం లోని గుడి కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, పురుషోత్తపట్నం గ్రామస్తులు పాల్గొన్నారు.

## 139వ. మే డే స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ల రద్దుకై పోరాడుదాం... !

### సింగరేణి సివిక్ విభాగం లో 139వ. మే డే పోస్టర్ ఆవిష్కరణ....




రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 24.గురువారం గోదావరిఖని ఆర్ జి-1 డివిజన్ పరిధిలోని ఉదయ నగర్ సివిక్ విభాగంలో 139వ. "మే డే" పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఐఎఫ్టియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ మాట్లాడుతూ .. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను అమలు చేసి, దేశంలో ఉన్న 50 కోట్ల మంది కార్మికుల సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత నరేంద్ర మోడీ ప్రభుత్వం విస్మరించడం శోచనీయమని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వం కార్పోరేట్ అధిపతులు అంబానీ,ఆదానీ లకు ప్రజా సంపదను కట్టబెట్టేందుకే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక వర్గానికి మరణశాసనం విధించారని ఆయన అన్నారు. అన్నదాత రైతన్న అంటూ భారత వ్యవసాయ రంగాన్ని బలిపీఠం ఎక్కిస్తున్న నరేంద్ర మోడీ రైతు వ్యతిరేక విధానాలను నిరసించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు వ్యతిరేక విధానాలను, అన్యాయాన్ని ప్రశ్నిస్తే, కార్మికుల్ని, నిర్బంధిస్తుందని ఆయన తెలిపారు. కేంద్ర సర్కార్ ఫాసిస్ట్ పాలన కొనసాగిస్తూ,ఎమర్జెన్సీని మరిపిస్తోందని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ వెంటనే పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి వేయడం ఆపి, రక్షించాలని, ఆయన డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు 2016 అక్టోబర్ 26 తీర్పు ప్రకారం సమాన పనికి, సమాన వేతనం వెంటనే అమలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.139వ. మేడే సందర్భంగా ఐఎఫ్టియు జాతీయ కమిటీ ప్రత్యేకంగా పిలుపునిచ్చిందని ఆయన తెలిపారు.ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి ఐక్యతను విచ్ఛిన్నం చేస్తూ, లౌకిక విలువలను పాతరేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.దేశంలోని కార్మికులందరికీ పీఎఫ్, ఈఎస్ఐ చట్టాలను అమలు చేయాలని ఆయన నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్వేచ్ఛ భారత్ లో అగ్ర భాగాన ఉన్న గ్రామపంచాయతీ, మున్సిపల్ కార్మికులకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక నిధి కేటాయించి, ఉద్యోగాలు పర్మినెంట్ చేయాలని, సింగరేణి కాంట్రాక్ట్




కార్మికులను పర్మనెంట్ చేయాలని, ఆయన డిమాండ్ చేశారు.చికాగో అమరవీరుల అమరత్వం స్ఫూర్తితో మేడే సభలు నిర్వహించి, కార్మిక ఉద్యమానికి సమర శంఖం పూరించాలని కార్మిక లోకానికి పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణలో ఎస్ సి సి డబ్ల్యూ యు -ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఐ రాజేశం , ఎడ్ల రవికుమార్, దీక్ష కుమారి, రాజేశ్వరి, సాయి, హరి, జే లక్ష్మి, మమత, దుర్గ, సంపత్ పోసమ్మ శేఖర్.తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ వరంగల్ క్యాంపస్ నుండి మొత్తం 35 మంది ఎన్‌సిసి క్యాడెట్లు బి సర్టిఫికెట్లు విజయవంతంగా సాధించారు




హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో జరిగిన కార్యక్రమంలో అఫీషియేటింగ్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ విజయ్ కుమార్ ద్వారా ఎన్‌సిసి బి సర్టిఫికెట్లు ప్రదానంకాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ వరంగల్ లోని బి. టెక్. విద్యార్థులు ద్వారా బి సర్టిఫికెట్లు సాధించిన మొత్తం 35 మంది ఎన్‌సిసి క్యాడెట్లను సెంటర్ ఫర్ ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్,రీసెర్చ్ మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ సెంటర్ ఫర్ ఐ స్క్వేర్ ఆర్‌ఈ లో జరిగిన బి సర్టిఫికెట్లు ప్రదానం కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఫీషియేటింగ్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ విజయ్ కుమార్ హాజరయ్యారు మరియు బి. టెక్. విద్యార్థులతో ఇంటరాక్టివ్ సెషన్‌లను నిర్వహించారు.న్యూఢిల్లీలో జరిగిన 2025 రిపబ్లిక్ డే క్యాంప్ సందర్భంగా బి. టెక్. రెండవ సంవత్సరం కంప్యూటర్ సైన్స్- ఇంజనీరింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ విద్యార్థి ఎదుల వినయ్ కుమార్ హాజరై మన ప్రధానమంత్రి కి వందన సమర్పణ చేశారు అని ప్రిన్సిపాల్ సగర్వంగా తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథి, అఫీషియేటింగ్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ విజయ్ కుమార్ మాట్లాడుతూ, వరంగల్‌లోని కిట్స్ కళాశాల లో ప్రతిభావంతులైన,కష్టపడి పనిచేసే మరియు నైపుణ్యం కలిగిన విద్యార్థి సమాజం ఉందని అన్నారు.యన్ సి సి నినాదం క్రమశిక్షణ అని,డబ్బు లేదా ఆస్తులు సంపాదించడం ముఖ్యం కాదు, కానీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు వారి సమగ్ర అభివృద్ధి ముఖ్యం అని, యువత వ్యక్తిత్వ నిర్మాణంలో చురుకుగా పాల్గొనాలని, నైపుణ్యాలను పెంచుకోవాలని ఆయన తెలియజేశారు.ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి ప్రకారం, కిట్స్ వరంగల్ లో ప్రస్తుత పోటీ ప్రపంచంలోని అవసరాలకు అనుగుణంగా ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రధాన బాధ్యతలు సానుకూల దృక్పథం మరియు కృషి అని ఆయన తేల్చి చెప్పారు. ఇది దేశ అభివృద్ధికి మెరుగైన నాణ్యత గల పౌరులను అందిస్తుంది. సమాజ సాధికారత మార్పు తీసుకురావడానికి మరియు సానుకూల దృక్పథానికి సంబంధించిన నైపుణ్యాలను పెంపొందించడానికి వారి అధ్యాపక బృందం ఎల్లప్పుడూ యువ మనస్సులపై దృష్టి సారించాయి అని ఆయన తెలిపి ముగించారు. ఈ సందర్భంగా కిట్స్ కళాశాల యాజమాన్యం, ఫార్మర్ రాజ్య సభ ఎం.పి., కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు,సెక్రటరీ కరస్పాండెంట్ కెప్టెన్ వి. లక్ష్మీకాంతా రావు కోశాధికారి పి.నారాయణరెడ్డి, హుస్నాబాద్ నియోజకవర్గ ఫార్మర్ ఎమ్మెల్యే మరియు కిట్స్ అడిషనల్ సెక్రటరీ, వి. సతీష్ కుమార్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్ కార్యనిర్వాహక అధ్యాపక బృందంను మరియు విజయవంతంగా సర్టిఫికెట్లు సాధించిన ఎన్‌సిసి క్యాడెట్ల బృందాన్ని అభినందించారు మరియు వారి ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షిస్తూ , శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీన్ అకడమిక్ వ్యవహారాలు, ప్రొఫెసర్ కె. వేణు మాధవ్, డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ ఎం. శ్రీలత, అసోసియేట్ డీన్ స్టూడెంట్ అఫైర్స్,ఎం. నర్సింహరావు, జె సి ఓ, రాహుల్ ఉగలే ఎం. ఉదయన్, కిట్స్ ఎన్‌సిసి ఆఫీసర్, కెప్టెన్ ఎం.రణధీర్ కుమార్, కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్ పిఆర్‌ఓ డాక్టర్ డి. ప్రభాకరా చారి, అన్ని డీన్‌లు, అన్ని హెడ్‌లు, అధ్యాపకులు, సిబ్బంది మరియు 50 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు.

## రాజీవ్ యువ వికాసం పథకం పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు సంబంధించి ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలకు అనుగుణం అమలు చేయడానికి హన్మకొండ లోని ఆర్ బి గెస్ట్ హౌస్ లో వర్ధన్నపేట నియోజక వర్గ పరిధి లోని వరంగల్, హన్మకొండ జిల్లాల కు చెందిన వివిధ సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు బ్యాంకర్ లతో నిర్వహించిన



సమీక్ష సమావేశం లో నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారుఈ కార్యక్రమం లో బల్దియా అదనపు కమిషనర్ జోనా ఎస్.సి సంక్షేమ శాఖ అధికారి సురేష్, బి.సి సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి, ఎల్డిఏం రాజు, బల్దియా డిప్యూటీ కమిషనర్ లు రవీందర్, ప్రసన్న, రాణి, రాజేశ్వర్, వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్ సుధీర్, ఎంపీడీవోలు, ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు ప్రాజెక్టు సమావేశం

### ఐదు సంవత్సరాల దాటిన పిల్లలను పాఠశాలలో చేర్పించాలి



రేపల్లి. ( జనం రిపోర్టర్ ) : .రేపల్లె ప్రాజెక్ట్ పరిధిలో అంగన్వాడి కార్యకర్తలకు ప్రాజెక్ట్ సమావేశం కు జిల్లా అధికారిణి దొనకాడ రాధా మాధవి అద్యక్షతన నిర్వహించబడినది. ఈ మీటింగ్ కు నందు కార్యకర్తలు జిల్లా అధికారిణి గారు రోజు వారి అంగన్వాడి కార్యక్రమాలు, మరియు ఈ ఎంకాలం నందు తెసుకోవాల్సిన తగు జాగ్రత్తలు గురించి తగు సూచనలు అందచేసినారు,మరియు రెండున్నర సం" దాటిన తరువాత చిన్నారులను అంగన్వాడి స్కూల్స్ నందు 5 సం" దాటినా పాటశాల యందు చేర్చేలా చూడాలని సూచించారు.మరియు మె 2 నుండి జూన్ 10 వరకు కిశోరి బాలికలు నిర్వహించవలసిన కార్యక్రమాలు గురించి తెలిపినారు.ఎ కార్యక్రమ%శీ% నందు జిల్లా కో-ఆర్డినెటర్ సురేంద్ర గారు ప్రాజెక్ట్ అధికారిణి సుచిత్ర గారు మరియు సూపర్వైజర్లు ,స సునీత,నాంచారమ్మ,రజని,శివ జ్యోతి,మంజుల ,వెంకటరత్నం,నాగలక్ష్మి మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉగ్రవాదుల దుశ్చర్యలకు భారత్ తగిన గుణపాఠం చెప్పాలి



నార్పల : ( జనం రిపోర్టర్ ) : శ్రీనగర్ ఉగ్రవాదుల దుచ్చర్యలకు భారత్ తగిన గుణపాఠం చెప్పాలని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల విజయ్ కుమార్ అలియాస్ బాబు పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. జమ్ముకాశ్మీర్ లోని పహాల్గంలో 27మంది టూరిస్ట్ లపై పాకిస్తాన్ ఉగ్రవాద ముష్కరులు అత్యంత పాశవికంగా కాల్పులు జరిపి మారణహోమం సృష్టించడం పై యావత్ భారతావని మానసిక సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు. దీనికి ప్రతిగా 1960లో భారత్, పాక్ ల మధ్య జరిగిన సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేయటం పాకిస్తాన్ కి చెంపపెట్టులాంటి సమాధానమన్నారు. పాకిస్తాన్ ను ఆర్థికంగా దెబ్బ కొట్టాలంటే భారత్, పాక్ ల మధ్య వాణిజ్య ఒప్పంధాలను భారత్ రద్దు చేయాలన్నారు. ఈ ఉగ్రవాద దాడిలో ఇంకా వివాహం జరిగి వారం రోజులు కూడా గడవని నవ వరుని మరణం తలచుకుంటే ఎవ్వరికైనా కన్నీళ్లు ఆగవని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దాడిలో మరణించిన వారి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం బాసటగా నిలవాలని కేంద్రాన్ని కోరారు. మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు.

## శింగనమలలో టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ



శింగనమల ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రంలో రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు శింగనమల నియోజకవర్గం శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులు కార్యకర్తలకు గురువారం పార్టీ నాయకులు పంపిణీ చేసారు. దేశవ్యాప్తంగా ఉన్న ఏ రాజకీయ పార్టీ కార్యకర్తకు కల్పించని సముచిత స్థానం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రత్యేక స్థానం కల్పించిందని, ప్రత్యేకించి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు, ప్రధాన కార్యదర్శి శ్రీ నారా లోకేష్ కార్యకర్తల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి అనేకమంది కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్, ఆయకట్టు ప్రెసిడెంట్ సత్యనారాయణ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సి.వెంకటేష్, సి. పెద్ద నాగముణి, బెస్త పాపన్న, బెస్త శంకర్, మాసుల ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎం ఎస్ రాజును మహా కుంభాభిషేకానికి ఆహ్వానించిన ఆలయ ధర్మకర్త గోవిందరాజు జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్



మడకశిర ( జనం రిపోర్టర్ ) : మడకశిర నియోజకవర్గంలోని రోళ్ళ మండలం పరిధిలో కొత్త తిరుపతి గా పేరు గాంచిన కొత్తపాళ్యం గ్రామంలో ఈనెల 30 న వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శ్రీదేవి గోదాదేవి సమేత వెంకటేశ్వరస్వామి వారి మహా కుంభాభిషేకం తోపాటు కే. టి. డి. సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భూమి పూజ కార్యక్రమానికి హాజరుకావాలని గురువారం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు గోవిందరాజు, బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్,దేవరాజు మడకశిర శాసనసభ్యులు టిటిడి బోర్డు సభ్యులు ఎం ఎస్ రాజుని అనంతపురంలోని అతని స్వగృహం లో కలిసి ఆహ్వానించారు

## ఎమ్మెల్యే మఖన్ సింగ్ ఆదేశానుసారం 25వ డివిజన్ కెసిఆర్ కాలనీ, ప్రగతి కాలనీలో దాసరి సాంబమూర్తి ఉమాదేవి ఆధ్వర్యంలో.. ఇంటింటికి ప్రచారం



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం :ఏప్రిల్ 24.బుధవారం ఎమ్మెల్యే మఖన్ సింగ్ ఆదేశానుసారం 25వ డివిజన్ కెసిఆర్ కాలనీ, ప్రగతి కాలనీలో దాసరి సాంబమూర్తి - ఉమాదేవి ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా 25వ.డివిజన్ తాజ మాజీ కార్పొరేటర్ దాసరి ఉమాదేవి- సాంబమూర్తి మాట్లాడుతు, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలోనే రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటుకు దాదాపు 2 నెలల సమయం పార్లమెంటు ఎన్నికల నోటిఫికేషన్ తో మూడు నెలల్లో ఎన్నికల కోడ్ తోనే దాదాపు 5 నెలల కాలం గడిచిపోయింది మిగిలిన 10 నెలల కాలంలోనే మన రామగుండం డైనమిక్ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మన జిల్లా ఇన్చార్జి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి స్థానిక పరిశ్రమల నుండి సిఎస్ఆర్ నిధుల ద్వారా రామగుండం కార్పొరేషన్ కు సుమారు 650 కోట్లపై చిలుకు నిధులు, 800 మెగావాట్ల పవర్ ప్రాజెక్టుకు అనుమతి ద్వారా 15 వేల కోట్ల ప్రాజెక్టు తీసుకురావడం జరిగింది.ఇవేకాక మూడు వేల కోట్ల రూపాయలతో సింగరేణి ద్వారా ఓసిపి-4 లో 500 మెగావాట్ల ఐడల్ పవర్ ప్రాజెక్టుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగింది, ఎన్టిపిసి లోని తెలంగాణ పవర్ ప్రాజెక్టు నాలుగు వేల మెగావాట్ల ప్రాజెక్టుకు పేజ్ టు 24000 మెగావాట్ల ప్రాజెక్టుకు గత ప్రభుత్వం తిలోదకాలివ్వడం జరిగింది, ఆ ప్రాజెక్టును తిరిగి నెలకొల్పేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి మన ఎమ్మెల్యే అనుమతులు తీసుకురావడం జరిగిందని, ఇంకా రానున్న రోజుల్లో ఈ యొక్క గోదావరిఖని ప్రాంతాన్ని మోడల్ సిటీగా మార్చే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ద్వారా నిధులు చేపట్టి ప్రతి డివిజన్ కు రోడ్ల మరమ్మతులు,నీటి సౌకర్యం, కరెంటు సౌకర్యం, సెంట్రల్ డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్, అలాగే ప్రభుత్వం చేపట్టిన ఆరు పథకాలు ఎవరికైతే రావడం లేదో, వారికి ఆ పథకాలు వర్తించే లాగా అధికారులతో మాట్లాడి చేస్తామని ఎమ్మెల్యే మక్కన్ సింగ్ అన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జున్నుతుల సమ్మిరెడ్డి, దామర సమ్మయ్య, నల్లి రమేష్, అక్కపాక రాజేశం, కొమురయ్య, కృష్ణ,మహిళలు పోతుల విజయ, మునగాల రాజేశ్వరి, దామర పద్మ, నల్లి విజయ, తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్ ఉగ్రవాదుల దాడికి ఖండన మరియు చనిపోయిన వారికి కొవ్వొత్తుల ప్రదర్శనతో సిపిఎం నివాళులు.... !

## ఇది కేంద్ర ప్రభుత్వ నిఘా వైఫల్యం, సమగ్ర విచారణకు సిపిఎం డిమాండ్...!




రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 24. జమ్మూ కాశ్మీర్ లోని సుందరమైన పెహల్గాంలో అమాయకులైన పర్యాటకులుగా వెళ్లిన 28 మందిని ఉగ్రవాద సంస్థ ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టిఆర్ఎఫ్) అతి కిరాతకంగా చంపింది. ఈ టెర్రరిస్టు చర్యను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది దీనిలో చనిపోయిన వారికి కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించి, వారి కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నది. ఈ టెర్రరిస్ట్ దాడులను వ్యతిరేకిస్తూ గురువారం సిపిఎం ఎన్టిపిసి రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఎన్టిపిసి మేడిపల్లి సెంటర్లో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించి ఘనంగా వారికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ ముత్యం రావు మాట్లాడుతూ, జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ లో టెర్రరిస్టులు జరిపిన ఈ కిరాతకమైన దాడిని పిరికిపందల చర్యగా వర్ణించారు. గతంలో పాకిస్తాన్ ఆర్మీ చీఫ్ కాశ్మీర్ విషయంలో మాట్లాడిన విషయం గాని, టెర్రరిస్ట్ నాయకుడు మాట్లాడిన విషయాలను భారత ఇంటలిజెన్స్ బ్యూరో సీరియస్గా తీసుకున్నట్లుగా కనిపించడం లేదు. కాశ్మీర్ భద్రతా వ్యవహారాలు చూస్తున్న కేంద్ర ప్రభుత్వం వారి ప్రకటనలను తీవ్రంగా పరిగణించి, తగిన చర్యలు చేపట్టి ఉండి ఉంటే ఈ రోజు ఈ దారుణ మారణకాండ చోటు చేసుకునేది కాదు, ఈ దుర్ఘటనకి కారణం నిఘా విభాగం పూర్తి వైఫల్యంగా సిపిఎం భావిస్తుంది. ఈ సంఘటన పైన సమగ్రమైన విచారణ జరిపి కాశ్మీరులో శాంతిభద్రతలను కాపాడి, సామాన్య ప్రజానీకానికి శాంతియుత సాధారణ పరిస్థితిలు కాశ్మీర్లో తీసుకురావాలని డిమాండ్ చేస్తుంది. ఆర్టికల్ 370 ని రద్దు చేశామని, కేంద్ర ప్రభుత్వం టెర్రరిస్టుల బారి నుంచి కాశ్మీరును కాపాడినామని, కాశ్మీర్ ని భారత దేశంలో భాగంగా చేసి దాన్ని అభివృద్ధి చేశామని బీరాలు పలికిన కేంద్ర ప్రభుత్వందే పూర్తి బాధ్యత అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ ముత్యంరావు, ఎం. రామాచారి ,జిల్లా కమిటీ సభ్యులు ఎన్. బిక్షపతి, నాంసాని. శంకర్, సిఐటియు ఎన్ టి పి సి రామగుండం ఏరియా కన్వీనర్ గీట్ల. లక్ష్మారెడ్డి, నాయకులు దండ రాఘవరెడ్డి, కుందారపు. రాజ్ కుమార్, ఎండి. షమీం, అక్కపాక. శంకర్, ముత్తునూరి. సంపత్, ఎం .కృష్ణారెడ్డి, సాంబయ్య, కనకయ్య, లక్ష్మయ్య, నరసయ్య, లతో పాటు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధరణితో సాధ్యం కాని భూ సమస్యలను భూ భారతి తో పరిష్కారం
# కలెక్టర్ సిక్తా పట్నాయక్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అమరచింత/ నర్వ/ వనపర్తి జిల్లా ప్రతినిధి/ ఏప్రిల్ 24 ( జనం రిపోర్టర్ ) : ధరణి తో సాధ్యం కాని ఎన్నో భూ సమస్యలకు కొత్త చట్టం భూ భారతి ద్వారా పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. గత ధరణి చట్టం స్థానంలో ప్రభుత్వం కొత్తగా భూ భారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చిందని వారు తెలిపారు. భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా గురువారం మక్తల్ నియోజకవర్గంలోని ఉట్కూర్ , నర్వ మండల కేంద్రాల్లోని రైతు వేదికలలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ధరణిలో ఉన్న సమస్యలను గుర్తించి ధరణి స్థానంలో రైతులకు మేలైన చట్టం తేవాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ధరణిని రద్దుచేసి రైతు సంఘాలు, రెవెన్యూ అధికారులు, మేధావులతో చర్చలు జరిపి ధరణి స్థానంలో భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. కొత్త చట్టాన్ని గత జనవరిలో రూపొందించిన ప్రభుత్వం కేవలం మూడు నెలల్లో రూల్స్ ను కూడా తీసుకొచ్చిందని తెలిపారు. గతంలో చట్టం తీసుకు రావడానికి 13 సంవత్సరాలు పట్టిందన్నారు. ఈ కొత్త చట్టం పై అవగాహన కల్పించేందుకు ఈ నెల 17న మక్తల్ లోనూ రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కొత్త చట్టం లో 4, 5, 6, సెక్షన్లు రైతులకు ఉపయోగపడే ప్రొవిజన్స్ ఉన్నాయని చెప్పారు. అలాగే సాదా బైనామా ల పరిష్కారానికి కూడా కొత్త చట్టం లో ప్రత్యేక





ప్రొవిజన్ ఉందని, మిషన్ మోడ్ లో భూ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. గతంలో అన్ని అధికారాలు కలెక్టర్ వద్దనే ఉండేవని, ఇప్పుడు తహసిల్దార్, ఆర్డీఓ, రెవెన్యూ కలెక్టర్ స్థాయిలోనూ అధికారాలు ఉన్నాయన్నారు. పైలెట్ మండలంలో వచ్చిన భూ సమస్యలను మిషన్ మోడ్ లో పరిష్కారం చూపిస్తామని, ఆయా సమస్యల పరిష్కారానికి ఎంత సమయం పడుతుందో తెలుసుకుని జూన్ 2 తర్వాత జిల్లాలోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుంచి భూ సమస్యల దరఖాస్తులు స్వీకరించి కొత్త చట్టం ప్రకారం పరిష్కారం చూపిస్తామన్నారు. మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... భూ భారతి చట్టాన్ని తీసుకురావడానికి 10 నెలలు అహర్నిశలు సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కష్టపడ్డారని తెలిపారు. ధరణి చట్టంతో గత ప్రభుత్వం రైతులను తికమక పెట్టిందని, రైతుకు భూమికి ఉన్న బంధాన్ని తెంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. చిన్న చిన్న భూ సమస్యలకు నేరుగా జిల్లా కలెక్టర్ వద్దకే వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు తహసిల్దార్ స్థాయిలోనే చాలా సమస్యలకి పరిష్కారం లభిస్తుందని చెప్పారు. భూ భారతి చారిత్రాత్మక చట్టమని ఆయన పేర్కొన్నారు. ఈ చట్టంలోని సెక్షన్లు రైతులందరూ తెలుసుకుని తహసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తమ సమస్యలను ఆయా సెక్షన్ల కింద చేయాలని అధికారులను అడగాలని, మన సమస్యలకు అధికారులు నెల రోజుల్లోపు పరిష్కారం చూపకపోతే నెల తరవాత ఆటోమేటిక్ గా పోర్టల్ లో సమస్య పరిష్కరించబడుతుందని తెలిపారు. రైతు జీవితం భూమితో, పాస్ బుక్ తో ముడి పడి ఉంటుందన్నారు. కానీ ధరణితో పార్ట్ బి పేరిట రైతుకు,పాస్ బుక్ మధ్య ఉన్న బంధాన్ని తెంచారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ధరణి భూతం హైదరాబాద్, రంగా రెడ్డి జిల్లాలకే కాదు నర్వ మండలానికి కూడా పట్టిందని ఎద్దేవా చేశారు. నర్వ మండలంలో ఎన్నో కుటుంబాలలో శుభ కార్యాలు ధరణి వల్ల నిలిచిపోయాయని అసహనం వ్యక్తం చేశారు. రైతులు కొత్త చట్టం లోని సెక్షన్లపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఇకపై భూ సమస్యలతో ఏ రైతు కూడా ఇబ్బంది పడటానికి అవకాశమే లేకుండా సీఎం రేవంత్ రెడ్డి భూ భారతి చట్టాన్ని అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. అయితే నర్వ మండల కేంద్రంలోని బీసీ కాలనీకి రహదారి సౌకర్యం కల్పించిన జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ కు సదస్సులో బీసీ కాలనీ మహిళలు శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కాగా నర్వ మండల కేంద్రంలోని రైతు వేదికలో సదస్సు ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, అధికారులు, రైతులు పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మరణించిన పర్యాటకుల ఆత్మ శాంతి కోసం రెండు నిముషాలు మౌనం పాటించి మృతులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఆయా సదస్సులలో ఊట్కూరు, నర్వ మండలాల తహాసిల్దార్లు చింత రవి, మల్లారెడ్డి, నర్వ ఎంపీడీవో శ్రీనివాస్, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నర్వ మండల వ్యవసాయాధికారి అఖిల, రెవెన్యూ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కారకాలపై తనిఖీలు నిర్వహించిన మున్సిపల్ అధికారులు..



పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : పొన్నూరు పట్టణంలో గురువారం కమిషనర్ ఎం.రమేష్ బాబు ఆధ్వర్యంలో వివిధ వ్యాపార దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.షరాఫ్ బజార్ ,ఆంజనేయ స్వామి దేవస్థానం దగ్గర వ్యాపారస్తుల వద్ద నిషేధించబడిన ప్లాస్టిక్ కవర్లు వాడకాన్ని గుర్తించారు.వారి వద్ద నుండి 403 కేజీ ల ప్లాస్టిక్ కవర్లను సీజ్ చేశారు. యజమానుదారులకు రూ.3500 జరిమానా విధించారు. ప్లాస్టిక్ కవర్లు అమ్మితే అపరాధ రుసుం తప్పదని కమిషనర్ హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శ్రీ నట్లో బయన్న స్వామి ఉత్సవాలు



నార్పల: ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రములోని కర్ణపుడికి గ్రామములో చిన్న ఉగాది పండుగ శుభసందర్భంగా శ్రీ నట్లో బయన్న స్వామి ఉత్సవాలను అంగడి కొండయ్య కుమారుడు సుధీర్



ఆధ్వరంలో ఆలయ పూజారులు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా బయన్న స్వామికి వేకువ జామునుంచి కలశ పూజ, అభిషేకం తదితర పూజాకార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారికి భక్తాదులు నైవేద్యాలను సమర్పించారు. అనంతరం స్వామి వారి ఊరేగింపును కనుల పండుగగా భక్తుల సమక్షంలో గ్రామోత్సవంను చేపట్టారు. ఈ ఉత్సవాలకు మండలం చుట్టుపక్కల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి తీర్థప్రసాదములు స్వీకరించారు.

## ఉగ్రవాదులు భారతదేశ ఐక్యతను దెబ్బతీయలేరు బీసీ సమాజ్ మండల అధ్యక్షులు రమేష్ యాదవ్



ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : కాశ్మీర్ పహాల్గామ్ లో ఉగ్రవాదులు పర్యాటకులను విచక్షణ రహితంగా కాల్చి చంపడాన్ని బీసీ సమాజ్ ఆత్మకూరు మండల అధ్యక్షులు రమేష్ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. భారతదేశంలో హిందూ, ముస్లిం, క్రైస్తవులు అన్నదమ్ములుగా కలిసిమెలిసి ఉన్నారని పాకిస్తాన్ లో ఉగ్రవాదులు తలదాచుకొని ఈ దేశ ఐక్యతను దెబ్బతీసేందుకు ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఉగ్రవాదానికి పాకిస్తాన్ ఉతమిస్తుందని ఇది ప్రపంచ దేశాలకు తెలుసని ఆయన అన్నారు. ఈ ఘటనలో ముష్కరులు 26 మంది పర్యాటకులను పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు దేశం మొత్తం ఐక్యతతో ఉండి కుల మత ప్రాంతాలకు అతీతంగా ఉగ్రవాదంపై పిడికిలి బిగించాలని పిలుపునిచ్చారు. హిందువులను టార్గెట్ చేసుకొని వారిపై దాడి చేస్తున్న ఉగ్రమూకలకు త్వరలోనే కేంద్రం ఆర్మీ తగిన జవాబిస్తుందని అన్నారు. ఈ ఘటనలో ఒక ముస్లిం కూడా చనిపోయారని ఇది భారతదేశ ఆర్థిక వ్యవస్థను, సమానతను, ఐక్యతను దెబ్బతీయాలని పాక్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలు ప్రయత్నిస్తున్నాయని ఇది ఎన్నటికీ ఫలించదని ఆయన హితవు పలికారు. హిందువులు ,ముస్లింలు, క్రైస్తవులు ఏకమై ఉగ్రవాదాన్ని ప్రపంచం నుండే తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

## డా. బి.ఆర్. అంబేద్కర్ కాలేజ్, హైదరాబాదులో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దపల్లి లోకసభ సభ్యులు గడ్డం వంశీకృష్ణ...




రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 24. పెద్దపల్లి లోకసభ సభ్యులు గడ్డం వంశీకృష్ణ గారులి డా. బి.ఆర్. అంబేద్కర్ కాలేజ్, హైదరాబాదులో నిర్వహించిన రెండు రోజుల జాతీయ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వికసిత్ భారత్ 2047 స్థిరమైన అభివృద్ధి, సంక్షేమం,పాలన కోసం రోడ్మ్యాప్ అనే అంశంపై ఈ సదస్సు సాగింది. నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ ఏ గ్రేడ్ (ఒక రకమైన అంతర్గత దహన ) ఐఎస్ ఓ 9001:2015 ప్రమాణాలతో గుర్తింపు పొందిన ఈ సంస్థ ఆధ్వర్యంలో ఈ సదస్సు ఘనంగా జరిగింది. ఎం పి వంశీకృష్ణ అభివృద్ధి చెందుతున్న భారత దిశగా యువత లక్ష్యాన్ని నిలిపుకోవాలని పిలుపునిచ్చారు. ఆర్థిక, సాంకేతిక, సామాజిక రంగాల్లో సమగ్ర అభివృద్ధి అవసరాన్ని ఆయన



వివరించారు. భారత దేశం 2047 నాటికి ఒక శక్తివంతమైన, సమగ్ర అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలన్న లక్ష్యం తమదని పేర్కొన్నారు. విద్యారంగం, పాలనా వ్యవస్థల్లో పారదర్శకత, సమర్థత పెంచాల్సిన అవసరాన్ని హైలైట్ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, వివిధ విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ భూభారతి చట్టం అవగాహన కార్యక్రమం హాజరుకానున్న మక్తల్ ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్



అమరచింత /వనపర్తి జిల్లా ప్రతినిధి/ ఏప్రిల్ 24/ ( జనం రిపోర్టర్ ) : తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అస్తవ్యస్తమైన దరణి రద్దు చేసి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూభారతి చట్టం-2025 పై నేడు నాగల కడుమూరు గ్రామంలోని రైతు వేదికలో నేడు ఉదయం 10 గంటలకు నాగల కడుమూరు గ్రామంలోని రైతు వేదిక లో అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేజీ మహేందర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి మఖ్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వీరి వెంట టీపీసిసి కల్లు గీత సెల్ రాష్ట్ర చైర్మెన్ కేశం నాగరాజు గౌడ్ హాజరవుతారని తెలిపారు. జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ,మహిళా, కిసాన్ సెల్,యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు, కార్యకర్తలు, రైతులు,రైతు సంఘాల నాయకులు,హాజరుకావాలని కోరారు.

## డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం కి రెండు సమస్య..



పొన్నూరు ఏప్రిల్ 24. జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణం ఏపీఎస్ఆర్టీసీ డిపోలో గురువారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ అజిత కుమారి పాల్గొన్నారు.పెద ఇటికంపాడు గ్రామానికి చెందిన షేక్ ఇబ్రహీం గుంటూరు నుండి పొన్నూరు వచ్చు బస్సులను పొన్నూరు గాంధీ బొమ్మ సెంటర్ వద్ద నిలుపుదల చేయాలని కోరారు. డిఎం సమాధానం ఇస్తూ పొన్నూరు పట్టణ పోలీసు వారిని సంప్రదించి తగిన ఏర్పాటు చేస్తామని తెలియజేసినారు..పొన్నూరు పట్టణానికి చెందిన ఏ. కృష్ణారావు మాట్లాడుతూ పొన్నూరు నుండి గుంటూరు వెళ్ళు బస్సులు పాత పోలీసు స్టేషన్ దగ్గర ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం లో ప్రయాణీకులు ఎక్కే విధముగా ఆర్టీసీ వారు రిక్వెస్ట్ స్టాప్ బోర్డ్ ఏర్పాటు చేయాలని సూచించినారు. వెంటనే పరిష్కరించచేస్తామని డిఎం అజిత కుమారి సమాధానమిచ్చారు.

## ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై నోరు జారితే జాగ్రత్త టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్ పర్తి :వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని, ఎమ్మెల్యేను విమర్శించే అర్హత రాజేష్ నాయక్ కు లేదని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బందెల రాజభద్రయ్య అన్నారు.గురువారం హసన్ పర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజభద్రయ్య మాట్లాడుతూ పేద, దళిత కుటుంబంలో పుట్టి, ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని తన ఉద్యోగ జీవితంలో ఎందరికో ఆదర్శవంతుడైన ఎమ్మెల్యేపై వ్యక్తిగత విమర్శలు చేసిన రాజేష్ నాయక్ ను ఖబర్దార్ అంటూ రాజభద్రయ్య హెచ్చరించారు.ఉద్యమాల పేరుతో దోపిడీ దొంగలకు సద్ది మూటలు మోస్తున్న రాజేష్ నాయక్ నువ్వు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజును విమర్శిస్తావా ? ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుపై వ్యక్తిగత విమర్శలు చేస్తే నీ తాటా తీస్తాం జాగ్రత్త అన్నారు.ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అనుభవం అంత కాదు నీ వయసు? డబ్బుల కోసం కక్కుర్తి పడి బానిసలా మాట్లాడకని,వ్యక్తిత్వం లేని నువ్వా కేఆర్ నాగరాజును విమర్శించేదని అన్నారు. పెద్దవాళ్ళని ఎలా గౌరవించాలో నేర్చుకోమని అన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గం నుండి మీ టిఆర్ఎస్ అభ్యర్థిని చిత్తుగా ఓడించిన చరిత్ర ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుదని అన్నారు. ఎమ్మెల్యే నియోజకవర్గ ప్రజల కోసం అహర్నిశలు కష్టపడుతున్నాడని తెలిపారు.మరోసారి విమర్శలు చేస్తే వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరిమి కొడతారు,తస్మాత్ జాగ్రత్త అని అన్నారు. తక్షణమే వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు రాజేష్ నాయక్ క్షమాపణ చెప్పాలని రాజభద్రయ్య డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నేరెళ్ల జగన్, బొడ్డు ప్రసాద్, బాబు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ మండలం మదనపల్లి వద్ద రూ. 4.45 కోట్లతో వికారాబాద్ కొత్తగడి నుండి బంట్వారం వరకు బి టి రోడ్డు పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి, వికారాబాద్ శాసనసభ్యులు శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి: ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ పురపాలక సంఘం పరిధిలోని అనంతగిరి గుట్టలో రూ. 1.81 కోట్లతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్డుకు ప్రారంభోత్సవం.అనంతగిరిగుట్ట రహదారిలో మొక్కలను నాటిన స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు.ఈ సందర్భంగా అటవీ శాఖ అతిథి గృహ ఆవరణలో మూడు కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన నాలుగు కాటేజ్ ల నిర్మాణాన్ని పరిశీలించిన సభాపతి ప్రసాద్ కుమార్ఈ కార్యక్రమాలలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, జిల్లా అటవీ శాఖ అధికారి జ్ఞానేశ్వర్, డీసీఎంఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో వినయ్ కుమార్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాను.గత ప్రభుత్వ పదేళ్ళ పాలనలో నియోజకవర్గంలో రోడ్లు అద్వాన్నంగా అయ్యాయి. కొత్తగా ఒక్క రోడ్డు వేయలేదు. ప్రజలు ఇబ్బందులు పడ్డారు.ప్రజా ప్రభుత్వం వచ్చాక ముందుగా రోడ్ల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాను. పంచాయతీ రాజ్ రోడ్లు, రాష్ట్ర రహదారులకు కావలసిన నిధులను మంజూరు చేయిస్తున్నాను. వికారాబాద్ నియోజకవర్గంలో ఆర్ అండ్ బిరోడ్ల అభివృద్ధికి,



విస్తరణకు సుమారు 270 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయ్యాయి. టెండర్లు పూర్తయి పనులు కూడా ప్రారంభించాం, కొన్ని పనులు పూర్తయ్యాయి.

# ఉగ్ర దాడులతో దేశ సమైక్యతను దెబ్బతీయలేరు మైనారిటీ జిల్లా నాయకులు అయూబ్ ఖాన్



అమరచింత/ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : ఉగ్రవాదంతో ఈ దేశంలో హిందూ, ముస్లిం, క్రైస్తవుల మధ్య ఉన్న దేశ సమైక్యతను దెబ్బతీయలేదని మైనారిటీ జిల్లా నాయకులు ఆయుబ్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో అన్నారు. గత రెండు రోజుల క్రితం కాశ్మీర్లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడిలో హిందువులు ముస్లింలు చనిపోవడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదులు ఏ రూపంలో ఉన్న ప్రపంచ మానవాళికే నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉగ్రవాదం కులం, మతం చూడదని దానిని కూకటి వేళ్లతో సహా తీసివేయాలని ఆయన అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేందుకు పాక్ ప్రేరేపిత సంస్థలు ప్రయత్నిస్తున్నాయని వారి కలలు ఫలించాలని ఆయన హెచ్చరించారు. ఈ దేశంలో ప్రతి ఒక్కరం దేశ సమైక్యతను కాపాడుతామని అందుకోసం దేశం లోని పౌరులంతా ఏకమవుతామని అన్నారు. ముస్లిం మైనార్టీ హిందువులు క్రైస్తవులు ఈ దేశంలో అన్నదమ్ముల వలె బతుకుతున్నారని ఉగ్రవాదానికి భయపడే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. ఈ ఘటనను దేశవ్యాప్తంగా అన్ని రకాల ప్రజలు ఖండించడం ఈ దేశ ఐక్యతకు నిదర్శనమని ఆయన అన్నారు.

# మంటలు చెలరేగుతున్న విద్యుత్ వైర్లు స్పందించని అధికారులు..



పొన్నూరు ( జనం రిపోర్టర్ ) : పొన్నూరు పట్టణం 23వ వార్డు కమ్యూనిటీ హాల్ వద్ద ఉన్న విద్యుత్ స్తంభానికి మెయిన్ లైన్ వైర్లు గురువారం మంటలు చెలరేగటంతో వార్డు ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.గత కొంతకాలము నుండి విద్యుత్ తీగలపై మంటలు చెలరేగుతున్నాయని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని వార్డు ప్రజలు ఆరోపించారు.పాఠశాలలకు సెలవులు ప్రకటించడంతో చిన్నారులు ఆరు బయట ఆడుకుంటారని ఏ క్షణం ఏం జరుగుతుందోన ఆందోళన చెందుతున్నారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

# జపాన్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని వచ్చిన సందర్బంగా స్వాగతం పలికిన ఎం.ఎస్ రాజ్ ఠాకూర్...





రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 25. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి శాఖ మ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు జపాన్ పర్యటనను విజయవంతంగా పూర్తి చేసుకుని గురువారం రాష్ట్రానికి తిరిగి వచ్చిన సందర్భంగా, రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ సీఎం ని సాదరంగా స్వాగతం పలికారు. అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చేందుకు ముఖ్యమంత్రి చేసిన ప్రయత్నాలను ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ ప్రశంసించారు.స్వరాష్ట్రంలో అడుగిడిన అధినాయకుడు..జపాన్ పర్యటన ముగించుకొని హైదరాబాద్ కు సీఎం రేవంత్ రెడ్డి ,ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుఏడు రోజుల పాటు జపాన్ లో పర్యటించిన తెలంగాణ రైతాంగ బృందంపలు దిగ్గజ కంపెనీలతో సమావేశాలు, కీలక చర్చలు,జపాన్ పర్యటనలో రూ. 12,600 కోట్ల పెట్టుబడులు సాధించిన సీఎం బృందం ప్రగతి పథంలో ప్రజా ప్రభుత్వం రాష్ట్ర చరిత్రలో సువర్ణాధ్యాయం16 నెలల్లో రూ.2,44,962 కోట్ల పెట్టుబడులుసుమారు 80,500 ఉద్యోగాలు. ఇదీ కాంగ్రెస్ సర్కార్.. సాధించిన ఘనత..!ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి ని కలిసి రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను చర్చించారు. ముఖ్యంగా, రామగుండం పరిధిలో నూతన 1800 విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలంటూ అభ్యర్థించారు. ఇది స్థానిక యువతకు ఉద్యోగావకాశాలను కల్పించడంతో పాటు, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.రాష్ట్రాభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం అవసరమని ఎం. ఎస్ రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం నియోజకవర్గం లో 1800 విద్యుత్ పవర్ ప్లాంట్ త్వరితగతిగా పనులను మొదలు పెట్టాలని,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కోరారు.

# విద్యాభివృద్ధికి కృషిచేసిన ఎంఈఓ శ్రీనివాసరెడ్డి..





పొన్నూరు ఏప్రిల్ 24 .జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు మండలంలో విద్యాభివృద్ధికి ఎనలేని కృషి చేసిన విద్యాశాఖ అధికారి కె. శ్రీనివాసరెడ్డి అభినందనీయుడని పలువురు ఉపాధ్యాయులు కితాబు ఇచ్చారు. పొన్నూరు శివారు మొవ్వ ఫంక్షన్ హాల్ లో గురువారం జరిగిన ఎంఈఓ శ్రీనివాసరెడ్డి పదవీ విరమణ అభినందన సభ జరిగింది. ఈ అభినందన సభలో ఎంఈఓ కే శ్రీనివాసరెడ్డి దంపతులను పూలమాలలు అందించి శాలువాలతో సత్కరించారు. మండల స్థాయిలో ఈ ఏడాది పది ఫలితాల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఎంఈఓ శ్రీనివాసరెడ్డి కృషి ఎనలేనిదని అభినందించారు. విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలను పలువురు కొనియాడారు. విశ్రాంత జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఉపాధ్యాయులు దీవెనలు అందించారు. తనను సత్కరించి అభినందించిన పలువురు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి ఎంఈఓ శ్రీనివాసరెడ్డి దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

# భూమి అంటే ఆదాయాన్ని ఇచ్చే వనరే కాదు అది సమాజంలో ఆత్మ గౌరవాన్ని ఇచ్చేదని

శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : వికారాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో భూభారతి నూత ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూ...రైతుల శ్రేయస్సు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.భూ భారతి చట్టంతో రైతులతో పాటుగా భూములను కొనుగోలు చేసే వారందరికీ మేలు జరుగుతుందన్నారు. కొత్త చట్టం ద్వారా వారసత్వ, ప్రభుత్వ , అటవీ , సాగునీటి శాఖ, అసైన్డ్ భూమి, దేవాదాయశాఖ భూముల అనేది స్పష్టంగా తెలుస్తుందని స్పీకర్ తెలిపారు. గా తెలుస్తుంది. భూములు కొనుగోలు చేసే వారు మోసపోకుండా జాగ్రత్తగా ఉంటారని అన్నారు. రైతులకు మేలు చేసే విదంగా క్షేత్ర స్థాయిలో అందరి అభిప్రాయాలను తీసుకుని పకడ్బందీగా భూ భారతి చట్టాన్ని రూపొందించాలని స్పీకర్ సూచించారు. ప్రజా ప్రభుత్వానికి ప్రజల ప్రయోజనాలు ముఖ్యంమని ఆయన అన్నారు.గత ప్రభుత్వంలో ఇలాంటి మంచి ప్రయత్నం లేదు. వ్యాపారస్తులు, దళారులకు కొమ్ముకాసే విదంగా నలుగురు పెద్దలు ఏసీ రూమ్ లో కూర్చోని ధరణి అనే భూతాన్ని రూపొందించాలని ఆయన అన్నారు. వేలాది ఎకరాల దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల భూములను లాక్కున్నారని, ధరణి తో సమస్యలు పెరిగాయని, ఎక్కడ చూసినా చిక్కుముడులతో కూడుకుందని ఆయన అన్నారు. ధరణి కారణంగా ఎంతోమంది రైతులు, కొనుగోలు చేసిన మద్య తరగతి ప్రజలు ఆత్మహత్యలు చేసుకొని దుస్థితికి తీసుకొచ్చారని ఆయన ఆరోపించారు.ధరణి లో ఉన్న లోపాలను గుర్తించిన రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే ధరణిని బంగాళాఖాతంలో కలిపేస్తానని హామీ ఇచ్చి, అన్న మాటకు కట్టుబడి మాటను నిలబెట్టుకుని ఇప్పుడు రైతుల మేలు కోసం భూ భారతిని తెచ్చారని తెలిపారు. రైతు బిడ్డకు మాత్రమే రైతుల కష్టాలు రైతు బిడ్డకు మాత్రమే తెలుస్తుందని ఆయన అన్నారు.భూ భారతి అమలుతో రైతులతో పాటుగా భూమి ఉన్న వారందరికీ మేలు జరుగుతుందని, భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్పీకర్ తెలిపారు. భూమికి సంబంధించిన సమస్త సమాచారం అందుబాటులో ఉంటుందని భూముల అమ్మకాలు, కొనుగోలు సులభంగా జరుగుతాయని తెలిపారు .అమాయకులైన రైతులు మోసపోకుండా భూ భారతి అండగా ఉంటుందని, భూ భారతితో మీ భూములకు వంద శాతం భద్రత ఉంటుందని ఆయన అన్నారు. సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్యలు భూ భారతితో పరిష్కారమవుతాయని, మీ భూముల సమస్యల పరిష్కారానికి ఎవ్వరి దగ్గర పైరవీలకు పోవాల్సిన అవసరం లేదని ఆయన రైతులకు సూచించారు. భూ భారతి పోర్టల్ లో అన్ని రకాల ఆప్షన్లు ఉన్నాయని, సామాన్యులకు కూడా అర్థమయ్యే విదంగా సరళంగా డిజైన్ చేయడం జరిగిందని, రెవెన్యూ అధికారులు మీకు అందుబాటులో ఉంటూ సహాయం చేస్తారన్నారు . రెవెన్యూ ఆధికారులను కోరేది ఒక్కటే క్షేత్ర స్థాయిలో విచారణ చేసి అసలైన పట్టాదారులకే పట్టా పాస్ పుస్తకాలను ఇవ్వాలని సూచించారు. అన్నదాతల మేలు కోసం తెచ్చిన భూ భారతి చట్టాన్ని అధికారులు సక్రమంగా అమలు చేయాలని ఆయన తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం రైతుల ప్రభుత్వం. ప్రభుత్వం ఏర్పడిన మొదటి ఏడాదిలో రైతుల కోసం 54 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని, దేశ చరిత్రలో మొదటి సారిగా 25లక్షల మంది రైతులకు 21వేల కోట్ల రుణాలను మాఫీ చేసిందని స్పీకర్ తెలిపారు. సన్న రకం వడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నారని ఆయన అన్నారు. సన్న బియ్యం పంపిణీతో రాష్ట్ర ప్రభుత్వం మీద అదనంగా 2 వేల 858 కోట్లు భారం పడినా పేదలు కడుపునిండా అన్నం తింటారనే మానవత్వంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రతిజ్ఞ మాట్లాడుతూ... ప్రజలు ఎలాంటి భూ సమస్యలున్నప్పటికీ కోర్టులను ఆశ్రయించకుండా సమస్యలు పరిష్కరించే వెసులుబాటును భూభారతి చట్టం తీసుకువచ్చిందని అన్నారు. భూ సమస్యల సత్వర పరిష్కారానికి ఈ చట్టం ఎంతగానో దోదపడుతుందని ఆయన అన్నారు. రిజిస్ట్రేషన్, సాదా బైనమా, సీలింగ్, అసైన్మెంట్ , వారసత్వ భూముల పరిష్కారంతోపాటు మార్పులు చేసుకునే అవకాశం భూ భారతి లో ఉందని కలెక్టర్ పేర్కొన్నారు. అవగాహన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, డిసిఎంఎస్ డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్డీఓ వాసుచంద్ర, తహసిల్దార్ లక్ష్మీ నారాయణ, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు.



# పేరు కాదు, ప్రేమ మిగలాలి దివ్యాంగ్ రక్షక్ 40వ రోజు సేవా సంకల్పం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : ప్రతిరోజూ నిలిచే మానవతా దర్పణంసేవకు పేరు అవసరం లేదు పనే తనను పరిచయం చేస్తుంది. ఇది మరోసారి రుజువైంది 39వ రోజు ఉచిత భోజన కార్యక్రమంలో. దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, పేరు చెప్పని దాతచే నిర్వహించబడిన ఈ సేవా కార్యక్రమం మానవతా విలువలకు సజీవ ఉదాహరణగా నిలిచింది.అనామకుడి ఆప్యాయత ఆకలికీ, మనసుకీ ఊరటతన పేరును వెల్లడించకుండా, ప్రశంసలను ఆశించకుండా కేవలం “అన్నం ఆవశ్యకత ఉన్నవాళ్లకు చేరాలి” అన్న భావనతో ముందుకు వచ్చిన ఆ దాత, నేటి భోజన కార్యక్రమంలో కేంద్ర బిందువుగా నిలిచారు.ఆహారాన్ని అందుకున్న ప్రతి వ్యక్తి ముఖంలో చిరునవ్వు, గుండెల్లో కృతజ్ఞతలు మెరిపించాయి.ప్యాకెట్లలో ప్రేమ, మాటల్లో మమకారంఈరోజు పంపిణీ చేసిన భోజనం కడుపు నింపినంత మాత్రానే కాదు, హృదయాన్ని తాకేదిగా కూడా నిలిచింది. ప్రతి ప్యాకెట్కి వెనుక ఉన్న మానవతా భావన ఆకలితో బాధపడే మనుషులకు తాత్కాలిక భోజనం కాదు, ఓ గొప్ప ఆశా సందేశం.ఒక రోజు కాదు జీవిత తాత్త్వికతఇది కేవలం 40వ రోజు కాదు మానవత పరంపరలో మరో ఆణిముత్యం. ఇలాంటి సేవలు మానవత్వాన్ని నిలబెడతాయి, నిస్వార్థ ప్రేమను ముందుకు నడిపిస్తాయి.మీ పేరుకంటే మీ పనే చరిత్ర అవుతుంది!ఇంత గొప్ప ప్రయత్నంలో భాగమవ్వాలంటే, మీరు కూడా సంప్రదించవచ్చు 8500009928 నంబరును. ఒక్కసారి ప్రయత్నిస్తే, ఒకరి జీవితంలో మార్పు తీసుకురావచ్చు.సేవ శబ్దరహితం అయినా, హృదయాల్లో ఎద్దెగా మిగిలిపోతుంది!

# సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాలు తాము సేకరించిన మల వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పడవేయకూడదు.....

## మల్కాపూర్ లో ఏర్పాటు చేసిన ఫీకల్ స్లడ్జ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ( ఎఫ్ ఎస్ టి పి ) కు తరలించాలి...-అదనపు కలెక్టర్ అరుణ శ్రీ....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 24. పెద్దపల్లి జిల్లా పరిధిలో పని చేస్తున్న సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాలు తాము సేకరించిన మల వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పడవేయకుండా, రామగుండం నగర పరిధిలోని మల్కాపూర్ లో ఏర్పాటు చేసిన ఫీకల్ స్లడ్జ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ ( ఎఫ్ ఎస్ టి పి ) కు తరలించాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ కోరారు. జిల్లా లోని సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేసే అన్ని వాహనాలు రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో తమ వివరాలు నమోదు చేసుకొని అనుమతి పొందాలని అన్నారు.నగర పాలక సంస్థ అనుమతి పొందకుండా పని చేస్తున్న సెప్టిక్ టాంక్ వాహనాలకు , మల వ్యర్థాలను బహిరంగ ప్రదేశాలలో పడవేస్తున్న వాహనాలకు జరిమానా విధించి వాహనం సీజ్ చేయడం వంటి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇంకా ఎవరైనా అనుమతి పొందకుండా వుంటే తమ వాహన వివరాలతో వెంటనే రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ ను సంప్రదించాలని అన్నారు. సెప్టిక్ ట్యాంక్ శుభ్రం చేసే సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ వాహనాల సేవలు పొందడం కొరకు ప్రజలు ఫోన్ నెం. 14420 ను సంప్రదించాలని సూచించారు.

# గ్రామ సభలో పాల్గొన్న : వైస్ సర్పంచ్ ఆలం వెంకట నరసానాయుడు...




నార్పల మండలం ( జనం రిపోర్టర్ ) : బొందలవాడ గ్రామంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గ్రామ సభలో వైస్ సర్పంచ్ అలం వెంకట నరసానాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా వైస్ సర్పంచ్ ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల వద్దకే పాలన అందిస్తున్నామన్నారు. ప్రతి గ్రామంలోనూ గ్రామసభలు నిర్వహించి వారి సమస్యలను వినతి పూర్వకంగా ఇస్తే అధికారులు ప్రజలు ఇచ్చిన సమస్యలను పరిష్కరిస్తున్నరన్నారు. ప్రతి నెలకొకసారి గ్రామసభ నిర్వహించి గ్రామంలోని సమస్యలన్నీ గ్రామ సభ ద్వారా పరిష్కరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నగరంలో పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలి....

## -అదనపు కలెక్టర్ అరుణ శ్రీ...



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 24. నగరంలో పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ ఆదేశించారు. గురువారం అశోక్ నగర్ ఉపరితల జలాశయం ఆవరణ లోని పట్టణ ప్రకృతి వనం పరిశీలించారు. అమృత్ పథకంలో భాగంగా ఉద్యానవనాలు , పచ్చదనం పెంపొందించేందుకు కేటాయించిన నిధులు సద్వినియోగం చేసుకొని, అమృత్ మిత్ర ల సహకారంతో నగరం లోని పట్టణ ప్రకృతి వనాలను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.అన్ని ఉపరితల జలాశయాల పరిధిలో మొక్కల పెంపకం చేపట్టాలని అన్నారు. ఫైవ్ ఇంక్ లైన్ ఏరియాలో నిర్మిస్తున్న కల్వర్ట్ వద్ద ప్రమాదాలు జరగకుండా సైడ్ వాల్ నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. విట్టల్ నగర్ లో డ్రెయిన్ నిర్మాణ పనులను పరిశీలించారు. 27, 29, 7 వ డివిజన్ లలో కూడా పర్యటించి అభివృద్ధి పనులకు సంబందించి పలు సూచనలు చేశారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ వెంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , ఎ ఇ తేజస్విని , టి పి ఎస్ నవీన్ తదితరులు ఉన్నారు.

# ఉగ్ర చర్యకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ..







పొన్నూరు ఏప్రిల్ 24 .జనం రిపోర్టర్:గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలో గురువారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జమ్మూకాశ్మీర్లో ఉగ్రచర్యకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు.ఈ ప్రదర్శనలో వాసవి క్లబ్ సభ్యులతో పాటు పట్టణంలోని ప్రజా సంఘాలు ,రాజకీయ నాయకులు, ప్రజాస్వామ్యవాదులు , అన్ని వర్గాల ప్రజలు పాల్గొని ఉగ్రవాదుల చర్యకు నిరసనగా నినాదాలు చేశారు. ఉగ్రవాదులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలన్నారు. భారతదేశ లౌకిక తత్వాన్ని కూలదోచేందుకు పూనుకున్న ఉగ్రవాదులను తుద ముట్టించాలని వారు పేర్కొన్నారు. ఈ ర్యాలీ ప్రదర్శన గాంధీ బొమ్మ సెంటర్ నుండి జిబిసి రోడ్డు మార్కెట్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, రేపల్లె బస్టాండ్ ప్రధాన కూడళ్ళలోజరిగింది.

## రాజీవ్ యువ వికాసం పథకం

## ధరఖాస్తుల పరిశీలనా ప్రక్రియ సాఫీగాజరుగుతుంది....

## 5 బ్యాంకు శాఖల అధికారులు ధరఖాస్తుల పరిశీలన...

రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 24. రాజీవ్ యువ వికాసం పథకం ధరఖాస్తుల పరిశీలనా ప్రక్రియ సాఫీగా సాగుతున్నది. బుధవారం రెండు బ్యాంకు శాఖలు గురువారం మరో మూడు బ్యాంకు శాఖలకు సంబందించిన ధరఖాస్తుల పరిశీలన విజయవంతంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో అభ్యర్థులు తరలి వస్తుండడంతో బ్యాంకు శాఖల వారీగా కౌంటర్లు ఏర్పాటు చేశారు. ఎండ వేడి బారిన పడకుండా కౌంటర్ లకు వేర్వేరుగా పైన టెంట్లు వేసి , కింద కార్పెట్ లు పరిచారు. చల్లని మంచి నీటితో పాటు ఎయిర్ కూలర్లు కూడా ఏర్పాటు చేశారు. అభ్యర్థులు గందరగోళానికి గురి కాకుండా గోడపై జాబితా అంటించడంతో పాటు నగర పాలక సంస్థ కార్యాలయంలోని ముందు హాల్ లోనే హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారు.మైకుల ద్వారా అభ్యర్థులకు ఎప్పటికప్పుడు సూచనలు చేస్తున్నారు.కాగా శుక్రవారం ఉ.10.00 గంటలకు స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా గోదావరి ఖని (శివాజీ నగర్), శాఖ, విట్ఠల్ నగర్ శాఖ, లక్ష్మీ నగర్ శాఖ ఎస్ సి సి ఎల్ శాఖకు సంబంధించిన ధరఖాస్తుల పరిశీలనా ప్రక్రియ జరుగనుంది. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా డిప్యూటీ కమీషనర్ వెంకట స్వామి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, సిబ్బందికి సూచనలు చేస్తున్నారు. టి ఎం సి మౌనిక , మెప్మా సిబ్బంది, నగర పాలక సంస్థ సిబ్బంది, ఆయా బ్యాంక్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ ముత్యాలమ్మవారి

# రెండవ పండగ మహోత్సవములు



( జనం రిపోర్టర్ ) : చీపురువలస గ్రామం శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి కోర్క్ లు తీర్చే కల్పవల్లీ చీపురు వలస గ్రామంలో తొమ్మిది రోజులండి ఊరిలో ఘటాలు ఊరేగింపుతో అమ్మవారికి సమర్పించుకుంటాం భక్తిశ్రద్ధలతో తెల్లవారుజాము నుండి పసుపు కుంకలముతో ఆలయానికి వచ్చి అమ్మవారిని దర్శించుకుని సంత్రప్తినీ వ్యక్తం చేశారు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు తీర్చుకున్నారు తమకు ఎల్లవేళలా శ్రీ ముత్యాలమ్మ



కరుణ కటాక్షాలు కలగాలని కొనియాడారు అనంతరం గ్రామ పెద్దలు మాట్లాడుతూ అమ్మవారి యొక్క ప్రత్యేకత కోసం ప్రజలకు వివరించారు, శ్రీ ముత్యాలమ్మ అమ్మవారు పండగలో మేళ తాళాలతో తీన్మార్ దప్పులతో బాణా సంచలనతో అంగరంగ వైభవంగా తల్లి సేవలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆన్నారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు

## అక్బర్‌నగర్ పైప్‌లైన్ బీద్దడి పై ఎంపీ వంశీ తీవ్ర ఆగ్రహం...

## ఎం పి వంశీ కృష్ణ విద్యుత్ మంత్రిత్వ శాఖకు లేఖ...






రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:ఏప్రిల్ 24. అక్బర్ నగర్‌లో మూడోసారి పూడిజల పైప్ లైన్ పగిలి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో రామగుండం పార్లమెంట్ సభ్యులు వంశీ తీవ్రంగా స్పందించారు.ఎన్ టి పి సి రామగుండం యాష్ హ్యాండ్లింగ్ ప్లాంట్ నిర్లక్ష్యమే దీనికి కారణమని, ఇప్పటికే ప్రజలు ఆరోగ్యపరమైన, ఆర్థికపరమైన నష్టాలను భరించాల్సి వస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనలో కాలనీ ప్రజలు తగిన నష్టపరిహారం లేక, రాత్రివేళ ఇది జరిగి ఉంటే ప్రాణహానీ జరిగి ఉండేదని వాపోతున్నారు. ఇంట్లోని బియ్యం, పప్పులు, నిత్యవసర వస్తువులు అన్నీ నీటిలో మునిగిపోయాయి.ఈ ఘటనను సీరియస్‌గా తీసుకున్న ఎంపీ వంశీ, భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రికి లేఖ రాసి, క్రింది అంశాలపై తక్షణ విచారణ చేయాలని డిమాండ్ చేశారు.యాష్ పైప్‌లైన్‌లు తరచూ పగిలే కారణాలపై పూర్తి విచారణ, పునరావృతంగా జరుగుతున్న ప్రమాదాలపై ఎన్ టి పి సి అధికారులపై బాధ్యత, కాలుష్య ప్రభావంపై ఆరోగ్య, పర్యావరణ పరిశీలన, బాధిత కుటుంబాలకు శాశ్వత పరిహారం, ఇంటి రక్షణ,ఎన్టీపీసీ రామగుండం యాజమాన్యం పై సంపూర్ణ ఆడిట్ నిర్వహణ, వంశీ తన లేఖలో పేర్కొన్న విషయాల్లో ఒకటి: “దేశానికి వెలుగులు అందిస్తున్న ఎన్టీపీసీ సంస్థ, ప్రజల జీవితాలను చీకట్లో నెట్టేస్తుందా..? ఎన్టీపీసీ వంటి ప్రజాస్వామ్య సంస్థలు తగిన ప్రమాణాలతో పని చేయాల్సిన అవసరం ఉంది”ఆని అన్నారు.

## తిమ్మారెడ్డిపల్లి నంబి గురుస్వామి ఆలయానికి హాజరైన చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, నవాబుపేట్ మండల మాజీజడ్పిటిసి కాలే జయమ్మ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ ఏప్రిల్ 24 (జనం రిపోర్టర్) నవాబుపేట మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో నంబి గురుస్వామి వార్షికోత్సవాలు జరుగుతున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి గురువారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, నవాబుపేట మండలం మాజీ జెడ్పిటిసి కాలే జయమ్మ హాజరయ్యి నంబి గురుస్వామికి పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో గత 600 సంవత్సరాల నుండి నంబి గురుస్వామి వార్షికోత్సవాలు జరుగుతున్న సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరూ అంగరంగ వైభవంగా జరుపుకుంటూ స్వామివారికి మొక్కులు తీసుకోవాలని ఆయన అన్నారు. గురువారం చేవెళ్లే ఎమ్మెల్యే కాలే యాదయ్య పెళ్లిరోజు కావడంతో మందిరానికి వచ్చి ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. నంబి గురు స్వామి జాతర సందర్భంగా మా పెళ్లి రోజు కావడంతో స్వామివారికి మొక్కులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నవాబుపేట్ మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీత సింగ్, పిఎసిఎస్ చైర్మన్ పోలీస్ రాంరెడ్డి, మండల సీనియర్ నాయకుడు కందాడ నాగిరెడ్డి, మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కందాడ నరసింహారెడ్డి, చిట్టెపు రాజశేఖర్ రెడ్డి, మహమ్మద్ ఖదీర్, కౌకుంట్ల వెంకటేశం, ముబారక్పూర్ రాములు, తిమ్మారెడ్డిపల్లి గ్రామ పెద్దలు, యువకులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో 600 సంవత్సరాల కింద వెలసిన నంబి గురు స్వామి వార్షికోత్సవాలు..!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ ( జనం రిపోర్టర్ ) : నవాబుపేట మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో నంబి గురుస్వామి వార్షికోత్సవ గత 600 సంవత్సరాల క్రితం వెలసిన మహా గొప్ప నంబి గురుస్వామి ఆలయ వార్షికోత్సవాలు ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా గ్రామస్తురంతం వారం రోజుల నుండి అనేక రకరకాలుగా కార్యక్రమాలు నిర్వహిస్తూ కొనసాగుతున్న నంబి గురుస్వామి వార్షికోత్సవాలు. ఈ వార్షికోత్సవాలు జరగడం



ఎంతో ఆనందంగా ఉందని గ్రామస్తులు పూర్వంలో గ్రామంలో నంబి గురుస్వామి ఈ యొక్క గ్రామనికి వచ్చి ఈ యొక్క స్థలంలో పూజలు నిర్వహిస్తూ నిలిచిన మహా గొప్ప నంబి గురుస్వామి ఈ యొక్క ఆలయం పరిధిలో 63 ఎకరాల భూమి ఉన్నది దానిని గత కొన్ని సంవత్సరాల నుండి గ్రామస్తులు పంటలు పండించి ఆ వచ్చిన డబ్బులతో ప్రతి సంవత్సరం వారం రోజులు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గ్రామంలోని ప్రజలందరూ వారి బంధువులతో అందరిని కలుపుకొని గ్రామమంతా ఏకతాటిపై నిలచుడి యొక్క ఆలయ వార్షికోత్సవాలు జరుపుకుంటున్నారు. ఎప్పటిలాగే ఈ సంవత్సరం గా నిర్వహిస్తూ నంబి గురు స్వామి ఈ ఆవరణలో వెలసిన మహా గొప్ప మేధావి జీవా సమాధి కావాలంటే, ఇక్కడ ఒక ప్రత్యేకమైన మల్లె చెట్టు, ఉసిరి చెట్లు, గత కొన్ని సంవత్సరాల క్రితం వెలసిన ఆ చెట్లకు అప్పటినుండి ఇప్పటివరకు నీరు లేకుండానే ఆ చెట్లు పెరుగుతున్నవి పూర్వంలో నంబి గురుస్వామి ఈ రెండు చెట్లకు నీళ్లు పోయవద్దు ఆ చెట్లు ఎప్పుడైతే వెండి పోయి మండిపోతాయో అప్పుడే నేను జీవన్ సమాధి అవుతానంటూ ఆ స్వామి వారు అన్నారు. అదేవిధంగా గత కొన్ని సంవత్సరాల నుండి ఇప్పటివరకు కూడా వాటికి నీళ్లు పోసిన దకాలు లేకుండానే ఆ చెట్లు సంతోషంగా ఆనందంగా పెరుగుతూ పెద్దగా పెరిగినవి, నమ్మిన దేవుడు కోరిన వరాలు ఇచ్చే కొంగు బంగారం, అంటూ స్వాములవారు అనేవారు. గత వారం రోజుల నుండి యొక్క వార్షికోత్సవాలు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు అన్నదానం కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 8:00 వరకు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని గ్రామ ప్రజలు తెలిపారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఈ గ్రామంలో నంబి గురుస్వామి ఆలయానికి 63 ఎకరాల భూమి ఉన్నది ఆ భూమిని గ్రామస్తుల ఆధ్వర్యంలో కొనసాగుతూ నంబి గురుస్వామి ఆలయా వార్షికోత్సవాలు జరుపుతున్నామన్నారు. గత రెండు సంవత్సరాల నుండి ఈ భూమి ఎండోమెంట్ ఆధీనంలో ఉన్నది దానిని దృష్టిలో పెట్టుకొని గ్రామస్తులంతా ఏకమై ప్రతి సంవత్సరంలో ఈ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు.

# అగ్ని బాధితులకు ఆర్థిక సహాయం





రేపల్లె, ( జనం రిపోర్టర్ ) : స్థానిక 18 వ వార్డులో గల కారుమూరి శ్రీనివాసరావు పూరి ఇల్లు ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగిందని తెలుసుకొని వెంటనే సంఘటన స్థలానికి వైయస్సా ర్సీపి రేపల్లె నియోజకవర్గం సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ వచ్చి బాధితులను పరామర్శించి ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బాధితులకు ప్రభుత్వం నుంచి రావలసిన సహాయాన్ని అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.. ఈ కార్యక్రమంలో రేపల్లె నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలి వద్ద ఉగ్ర ముష్కరుల ఆటవిక దాడిలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త డా”ఈవూరు గణేష సంతాపం తెలిపి రేపల్లెలో క్యాండిల్ ర్యాలీలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పట్టణ కన్వీనర్ కరేటి శేషగిరిరావు బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి మాజీ కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చెమట బాలాజీ మాజీ క్రిస్టియన్ మైనారిటీ డైరెక్టర్ చిత్రాల ఒబెదులియాకత్ భాష షేక్ అబ్దుల్ గుడ్డు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ.ఎమ్మెల్యే శిరీష విజయభాస్కర్



రాజవొమ్మంగి, ( జనం రిపోర్టర్ ) : అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలో గురువారం ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో భాగంగా రేవడిపాలెం,మేలిన వారి వీధి,శరభవరం,మారేడుబాక,బలిజపాడు,పెద్ద రేలంగిపాడ,మద్ది బందలు గ్రామాల్లో జల్ జీవన్ మిషన్ ద్వారా వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష విజయభాస్కర్ లు స్థానికులు,మండల,గ్రామ తెదేపా పార్టీ శ్రేణులు ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించారు అలాగే మదేరు ఆనకట్ట,దోనెలపాలెం,ఉర్లాకులపాడు గ్రామాల్లో ఇరిగేషన్ ద్వారా పూడికతీత పనులకు కొబ్బరికాయ కొట్టి భూమి పూజ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు,పార్టీ ప్రధాన కార్యదర్శి ఎమ్ కేశవ్,శివాజీ,లోతా లక్ష్మణరావు,గణజాల తాతారావు,బి త్రిమూర్తులు,అంకం రవి,రత్నం,మాణిక్యం,సుందరం,అనుదీప్,గంగ,సత్తిబాబు,ఉన్నతాధికారులు, సచివాలయం సిబ్బంది,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ రాజ్ దినోత్సవ వేడుకలకు

## పంచాయతీ కార్యదర్శి, ఈ ఓ ఆర్ డి వెంకటాంపల్లి సర్పంచ్



నార్పల : ( జనం రిపోర్టర్ ) : రాష్ట్ర రాజధాని అమరావతిలోని మంగళగిరి సీ టి కన్వెన్షన్ హాల్ లో గురువారం నిర్వహించిన రాష్ట్రస్థాయి పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలకు ఉన్నత స్థాయి అధికారుల ఆహ్వాన మేరకు నార్పల మండల మేజర్ పంచాయతీ కార్యదర్శి శ్యామల, ఈఓఆర్డి శైలజ రాణి, వెంకటంపల్లి గ్రామ సర్పంచ్ సొంపల్లి లక్ష్మీదేవి పాల్గొన్నారు. పంచాయితీలో తాగునీరు, పారిశుధ్యం, పన్నుల వసూలు లో మెరుగైన ఫలితాలు సాధించి నందున వారికి ఈ గౌరవం దక్కింది. ఈ వేడుకలలో ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పంచాయితీలకు అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులను వినియోగించుకొని పంచాయతీల అభివృద్ధికి పాటుపడాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ వేడుకల్లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పంచాయతీ రాజ్ రాష్ట్రస్థాయి అధికారులు, కలెక్టర్లు, కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## టెర్రరిస్టుల దాడిని తీవ్రంగా ఖండించిన నవాబుపేట మండల అధ్యక్షులు అంత మొల్ల దయాకర్ రెడ్డి..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ ఏప్రిల్ 24 (జనం రిపోర్టర్)జమ్ము కాశ్మీర్ పహేల్గావ్ లో ఉగ్రవాదుల దాడిలో పలువురు పర్యాటకుల మరణం పట్ల బి ఆర్ ఎస్ పార్టీ నవాబుపేట మండలం అధ్యక్షులు అంతమొల్ల దయాకర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, సంతాపం ప్రకటించారుపలు ప్రాంతాల నుండి కాశ్మీర్ సందర్శనకు వచ్చిన వారిలో 27 మంది పర్యాటకులను ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని విచారం వ్యక్తం చేశారు తీవ్రవాదుల చర్యను దయాకర్ రెడ్డి గారు ఖండించారు మరణించిన వారి కుటుంబాలను ఆదుకుని అండగా నిలవాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలనీ కేంద్రాన్ని కోరారు. జమ్ము కాశ్మీర్ లో టెర్రరిస్టుల మారణకాండ పునరావృతం కాకుండా కేంద్రం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.శోకతప్తులైన వారి కుటుంబసభ్యులకు బి ఆర్ ఎస్ పార్టీ నవాబుపేట మండల అధ్యక్షులు అంతమొల్ల దయాకర్ రెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలిపారు 2 నీమిషాలు మౌనం పాటించారు.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com